

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 2 | జూలై | 2025 | పేజీలు : 18


# ప్రారంభమైన మొహర్రం వేడుకలు



గ్రామాల్లో 10 రోజులపాటు పండుగ వాతావరణం

మత సామరస్యానికి ప్రతిక గా మొహర్రం



చెన్నారావుపేట, జూలై 1, మేజర్ న్యూస్ సూర్య : నెలవంక కనిపించడంతో ఇస్లాం నూతన సంవత్సరం ప్రారంభమవుతుంది, ఇది అరబీ్బ క్యాలెండర్ యొక్క మొదటి నెల. ప్రాచీన కాలంలో అరబ్బులు యూదులు, క్రైస్తవులతో సహా ఈ క్యాలెండర్ ను వాడే వారు. ప్రాచీన కాలంలో అషూరా దినం , అనగా మొహర్రం యొక్క మిగతా 2లో..



2 లో

## విప్రచిత్తా, మహావజ్రేశ్వరి అవతారంలో దర్శనమిచ్చిన శ్రీ భద్రకాళి అమ్మవారు

ఆరవ రోజుకు చేరుకున్న శాకంబరి నవరాత్ర మహోత్సవాలు

## కేటిపిపి కాలనీలో చోరీ



8 మంది ఎడిఈ స్థాయి అధికారుల ఇళ్లలో దొంగతనం

ఏడిఈ వంశీధర్ ఇంట్లో 3 లక్షల అపహరణ

కొంపెల్లి వైపు ప్రహరీ గోడ దూకి కాలనీలోకి ప్రవేశించిన దొంగలు

రాత్రి 2 గంటలకు వెళ్లి 4 గంటలకు బయటికి

సీసీ కెమెరాల్లో కనిపించిన మాస్కులు ధరించిన నలుగురు దొంగలు


బైకు ఎత్తుకెళ్లేందుకు విఫలయత్నం

సంఘటన స్థలాన్ని సందర్శించిన భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు

2 లో

చోరీ జరిగిన ఇళ్లలో క్లూస్ టీం తనిఖీలు

కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న గణపురం పోలీసులు



2 లో

ఊకల్ నాగేంద్రస్వామి ఆలయంలో

## ఘనంగా కుమార షష్టి వేడుకలు

ఉదయం నుండే ప్రత్యేక అభిషేకాలు..పూజలు

స్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు

## ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించాలి

ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ ను ఏర్పాటు చేయాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 01, మేజర్ న్యూస్ సూర్య: నేరాల నియంత్రణతో పాటు, నేరస్థులను పట్టుకో వడంలో పోలీస్ అధికారులు ప్రజలతో సత్సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. మంగళవారం జూన్ నెల కు సంబంధించి నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ కమిషనరేట్ కార్యాలయములో నిర్వహించారు. వరంగల్ కమిషనరేట్ కు చెందిన పోలీస్ అధికారులు పాల్గోన్న సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా మిగతా 2లో..

## విప్రచిత్తా, మహావజ్రేశ్వరి అవతారంలో
# దర్శనమిచ్చిన శ్రీ భద్రకాళి అమ్మవారు



హనుమకొండ, జులై 01, మేజర్ న్యూస్ సూర్య: చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకంబరీ నవరాత్ర మహోత్సవాలు మంగళవారం నాటికి అరవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 4 లకు నిత్యాహ్నికం పూర్తి చేసిన పిమ్మట అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్ఛాశక్తిని కాళీ క్రమాన్ని అనుసరించి విప్రచిత్తా' నిత్యా గాను షోడశీ క్రమాన్ని అనుసరించి జ్ఞానశక్తిని మహావజ్రేశ్వరి' గాను అమ్మవారిని అలంకరించి పూజారాధనలు నిర్వహించారు. ఎంతో పుణ్యం చేసుకుంటే వచ్చింది ఈ మనుష్య జన్మ పరోప కారార్ధమిదం శరీరం అని శాస్త్రం చెబుతోంది. పరులకు ఉపకారం చేయాలంటే మన దగ్గర జ్ఞానం, ఐశ్వర్యం, అధికారం లేదా వృత్తి నైపుణ్యం ఈ నాలుగింటిలో ఏదోకటి ప్రధానంగా కలిగి యుండాలి. ఈ నాలుగు కూడా నిరంతర సాధన కఠోర పరిశ్రమ చేస్తేనే గాని సమకూరవు. ప్రారబ్ధవశమున అసురీ శక్తులు జీవుడిలో అలసత్వం బద్ధకం రూపంలో ప్రవేశించి సాధనా మార్గం నుండి ప్రక్కకు తప్పించి ఆతతాయిగా మార్చి మానవ జీవితాన్ని వ్యర్ధపరుస్తాయి. మానవ జన్మ సార్ధకం కావాలంటే సాధనా సంపత్తి కావాలి. జీవుడు సాధనలో నిమఘ్నం కావాలంటే ఈ అసురీ శక్తులు దూరం కావాలి. అందుకు జ గన్మాత అనుగ్రహం కావాలి. విప్రచిత్తా అమ్మవారు బ్రాహ్మణుల బుద్ధి యందు ప్రవేశించి బ్రాహ్మణులు వేదోక్త తత్త్వజ్ఞానంతో కూడిన వేదవిహిత కర్మలను ఆచరించే విధంగా చేసి తద్వారా అగ్నిష్టోమాది శ్రౌతయాగాలు జరుపుచూ తద్వారా సకల జనులు తరించే విధంగా చేస్తుంది. అట్లాగే మహావజ్రేశ్వరీ మాత సాధకుడి సంకల్పాలను వజ్రసంకల్పంగా ధృఢతరం చేసి మనిషిని సాధనలో కృతకృత్యుణ్ణి చేసి ఆత్మోద్ధరణ జరుపుతుంది. అపుడు జీవుడు తాను తరిస్తూ పదిమందిని తరింపజేస్తాడు. ఈ విధంగా లోకకళ్యాణం జరుగుతుంది. జగన్మాత ఆరాధన వల్ల అని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు. అమ్మవారి దర్శనమునకు విచ్చేయు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా మరియు ఉచిత ప్రసాద వితరణ ఏర్పాట్లు దేవాలయ ధర్మకర్తలు గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, మోతుకూరి మయూరి రామేశ్వర్రావు, గాండ్ల స్రవంతి మరియు బింగి సతీలు పర్యవేక్షించారు.

## ఊకల్ నాగేంద్రస్వామి ఆలయంలో
## ఘనంగా కుమార షష్టి వేడుకలు



గీసుగొండ జూలై 1మేజర్ న్యూస్ (సూర్య): ఊకల్ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవ స్థానంలో మంగళవారం కుమా ర షష్టి సందర్భంగా భక్తులు ఉదయం నుంచే పెద్ద ఎత్తున తరలివచ్చి నాగేంద్ర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి పుట్టలో పాలు పోశారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ సముద్రాల సుదర్శనాచార్యులు మాట్లాడుతూ కుమార షష్టి సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు,అర్చనలు నిర్వహించినట్లు తెలిపారు. మంగళవారం స్వామికి అత్యంత ప్రీతి పాత్రమైన రోజని,సంతాన సాఫల్యం, ఆరోగ్యంకోసం,ఋణ బాధలనుండి విముక్తికై,ముఖ్యంగా వివాహం కోరుకుంటున్న వారికి స్వామి దర్శనంతో మంచి ఫలితాన్ని ఇస్తుందని అన్నారు. స్వామి వారి అభిషేకం,అర్చనల్లో భాగస్వామ్యం కావడం పూర్వ జన్మల సుకృతమన్నారు.కుమార షష్టి పర్వదినం పురస్కరించుకొని మంగళవారం ప్రత్యేక అనుజ్ఞతో స్వామి మూల విరాట్టుకు, వల్మీకలో వశించు నాగేంద్ర స్వామి వారికి పంచ సూక్త విధానంగా వైభవంగా అభిషేకం అనంతరం అలంకారం,అర్చన మంత్రపుష్పం తీర్థ వితరణ నిర్వహించినట్లు తెలిపారు.

# ప్రారంభమైన మొహర్రం వేడుకలు

### గ్రామాల్లో 10 రోజులపాటు పండుగ వాతావరణం
### మత సామరస్యానికి ప్రతిక గా మొహర్రం

మొదటి పేజీ తరువాయి..

పదవ తేదీని, అనేక సాంప్రదాయక గుర్తుల కనుగుణంగా పర్వముగాను పండుగ గాను జరుపుకునేవారు. 14 శతాబ్దాల క్రితమే ప్రజాస్వామ్యం కోసం, మానవ హక్కుల కోసం జరిగిన చరిత్రత్మక పోరాటం మొహరం ఈ పేరు వినగానే పిర్లు, నిప్పుల గుండాలు, గుండెలు బాదుకుంటూ, మతం చదవటాలు గుర్తుకొస్తాయి. మొహర్రం జరిగే పది రోజులు విషాద దినాలే కానీ, ఎంత మాత్రం పర్వదినాలు కావు.మొహర్రం నెలవంక కనిపించగానే గ్రామాలలో పీర్ల కొట్టాల వద్ద పీర్ల లను నెలకొల్పి పది రోజులపాటు కుల మతాలకు అతీతంగా పండుగ వాతావరణం గ్రామాలలో నెలకొంటుంది, ఈ నేపథ్యంలో ముస్లింలు మొహర్రం నెల పదవ రోజు ఆష ఉరా జరుపుకొనుటకు కార్బోలా యుద్ధం జరిగిందే, ఈ నెలలోనే ఉమయ్యద్ యాజిద్ ఐ సైన్యానికి మహమ్మద్ ప్రవక్త మనువడు హాజరర్ అలీ కుమారుడు ఇమామ్ హుస్సేనుల మధ్య కర్బులలో యుద్ధం జరిగింది, ఈ యుద్ధంలో ఇమామ్ హుస్సేన్ అమరులవుతారు. పదవ ఆష ఉరా రోజున షియా ముస్లింలు అమరవీరులకు ఆల్విదా తెలుపుతూ గుండెలు బాదుకొని రక్తం చిందిస్తారు. సున్ని ముస్లింలు మాత్రం ఆరోజు ఉపవాసం ఉంటూ ప్రార్ధనలు జరుపుతారు. పీర్ల ఊరేగింపు మొహర్రం పండుగ సందర్భంగా గ్రామాలలో పట్టణాలలో పేర్లను కూర్చోబెడతారు. తొలి రోజు నుంచి పది రోజుల వరకు వివిధ రకాల అలంకరణలు ప్రార్ధనలు చేస్తారు. ఈ పిర్లను కేవలం ముస్లింలే కాకుండా హిందువులు కూడా పూజిస్తారు. ఈ సందర్భంగా చాలా మంది బెల్లంతో తయారుచేసిన తీపి పదార్థాన్ని అలాగే రొట్టెలను సమర్పించుకుంటారు. అనంతరం పదో రోజున పేర్లను ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ సమయంలో హజరత్ ఇమామ్ హుస్సేన్ కు గుర్తు పంజా (ప్రతిమ)లను ఊరేగించి తమ సంతాపాన్ని తెలియజేస్తారు. దీనికి ముందు అగ్నిలో కూడా పాదాలతో నడుస్తారు. ఆ సమయంలో వారి పాదాలకు ఈ చిన్న గాయం కూడా అవ్వదు, ఇదంతా అల్లాహు మహిమే అని ముస్లిం పెద్దలు చెబుతారు. ఇలాంటి ఆచారాన్ని పూర్వకాలం నుండి నేటి ఆధునిక కాలంలోనూ ఆనవాయితిగా కొనసాగిస్తున్నారు. మొహర్రం నెలలో ముస్లింలు ఎలాంటి శుభకార్యాలు నిర్వహించారు. మొదటి నుంచి ప్రారంభమైన ఆచారం నేటికి చాలాచోట్ల కొనసాగుతుంది,గ్రామాలలో పీర్ల ప్రతిమలను కూర్చోబెట్టిన వారు ఎర్రగ మండే నిప్పు కణి కలలో నడుచుకుంటూ వెళ్తారు. మరోవైపు మహమ్మద్ ప్రవక్త కుటుంబానికి చెందిన వ్యక్తులు అమరులైన తమ పెద్దలను తలుచుకుంటూ వారికి సంతాపంగా రెండు రోజులపాటు ఉపవాస దీక్షను పాటిస్తారు. అయితే మొహర్రం నెలలో ముస్లింలు తమ ఇళ్లల్లో ఎలాంటి శుభకార్యాలు నిర్వహించరు.




# ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించాలి

మొదటి పేజీ తరువాయి..




సుధీర్ఘ కాలంగా పెండింగ్ లో వున్న కేసులను సమీక్ష జరపడంతో పాటు పెండింగ్కు గల కారణాలను పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసు కోవడంతో పాటు కేసుల పరిష్కారం కోసం అధికారులు తీసుకోవాల్సిన చర్యలను పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నేరాల నియంత్రణకై ఆర్బన్, మున్సిపల్, గ్రామ స్థాయిల్లోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ను ఏర్పాటు చేయాలని, ప్రతి వి.పి.ఓ వద్ద, నేరాల నియంత్రణకు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉదయం 6గంటల వరకు పెట్రొలింగ్ కొనసాగించాలని, అలాగే పెట్రోలింగ్ నిర్వహించే సిబ్బంది నిర్వహించాల్సిన విధులపై ముందుగానే స్టేషన్ అధికారులు తెలియజేప్పాల్సి ఉంటుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు సంబంధించి అంశంపై పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగిప్పుడు పోలీస్ అధికారులు సంబంధిత ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులతో రోడ్డు ప్రమాదాలకు గల కారణలపై క్షేత్ర స్థాయిలో సమీక్ష జరపాలని సిపి పేర్కొన్నారు. యువతను రక్షించుకోవడంలో భాగంగా డ్రగ్స్ అలవాటు పడి పోలీసులకు చిక్కిన యువతను పునరావస కేంద్రాలకు తరలించి చికిత్స అందించేందుకు కార్యచరణ ప్రణాళికను రూపొందించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ లో తప్పని సరిగా కేసులను నమోదు చేయాలని, ప్రధానంగా ప్రజావాణి నుండి ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాల్సి ఉంటుందని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. సమావేశంలో డిసిపిలు షేక్ సలీమా, రాజ మహేంద్రనాయక్, అంకిత్ కుమార్, వరంగల్, జనగామ ఏఎస్పీలు శుభం, చేతన్, అదనపు డిసిపిలు ప్రభాకర్, బోనాల కిషన్, రవి, సురేష్ కుమార్తో పాటు ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు పాల్గొన్నారు.





## స్వర్గీయ ఆత్మకూరి సూరిబాబు 22వ వర్ధంతి

వెంకటాపురం నూగూరు జులై 1 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లావెంకటాపురం మండలంలో స్వర్గీయ ఆత్మకూరి సూరిబాబు 22వ వర్ధంతి సందర్భంగా వెంకటాపురం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తాళ్లూరు లక్ష్మణరావు జండా ఆవిష్కరించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు సూరిబాబు చిన్ననాటి స్నేహితుడు పుల్లగుమ్మి జగన్మోహన్రావు వారితో ఉన్న సాన్నిత్యాన్ని గుర్తు చేసుకుంటూ వారి కుటుంబ సభ్యులు ప్రతి సంవత్సరము ఇచ్చే సహాయాన్ని గుర్తు చేసి ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకో నీ సమాజానికి ఎంతో కొంత మేలు చేయాలని కోరారు ప్రతి సంవత్సరం విద్య కొరకు ఇచ్చు విరాళము ఈ సంవత్సరము గారాపురమేష్ కుటుంబానికి విద్య నిమిత్తము 10 వేల రూపాయలు విరాళముగా సూరిబాబు సతీమణి చేతుల మీదుగా ఇచ్చున్నారు ఈ కార్యక్రమానికి హాజరైనటువంటి తెలుగుదేశం మండల కమిటీ సభ్యులు చిన్ననాటి మిత్రులు సహచరులు బంధుమిత్రులు ఘనంగా నివాళి అర్పించడం జరిగింది.

## జన సురక్షతో భీమా: ఎల్ డి ఎం తిరుపతి



కాటారం, జులై 01, మేజర్ సూర్య న్యూస్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జన సురక్షతో బీమా సౌకర్యం పొందవచ్చునని భూపాలపల్లి జిల్లా ఎల్ డి ఎం తిరుపతి పేర్కొన్నారు. కాటారం మండలం అంకుశ పూర్ గ్రామంలో ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన, అటల్ పెన్షన్ యోజన, కేవైసీ పునరుద్ధరణ నూతన నమోదులు కార్యక్రమాలపై మంగళవారం గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. సందర్భంగా ఎల్డీఎం తిరుపతి మాట్లాడుతూ జూలై 1 నుండి సెప్టెంబర్ నేల అఖర వరకు ఆర్థిక సంక్షేమ పథకాలపై సమగ్ర శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఆర్థిక సామాజిక బాధ్యత పథకాల పరిధిని 100% పూర్తి చేయడమే ప్రధాన లక్ష్యంగా కొనసాగించాలని తెలిపారు. మారుతున్న సమాజంలో ప్రతి ఒక్కరికి భీమా ఆవశ్యకత పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం ఎస్బిహెచ్ బ్రాంచ్ మేనేజర్, అంకుశంపూర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అధ్యక్షుడిగా రామచంద్ర రావు ఎంపిక పట్ల హర్షం జిల్లా కౌన్సిలర్ బొమ్మన భాస్కర్ రెడ్డి



కాటారం, జూలై 01, మేజర్ సూర్య న్యూస్: తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా రాంచంద్ర రావు ఎంపికపై బీజేపీ జిల్లా కౌన్సిలర్ బొమ్మన భాస్కర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేస్తూ రామచంద్ర రావు కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బొమ్మన భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ వివాద రహితుడ సౌమ్యుడిగా పేరున్న మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావును బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఎంపిక చేయడం హర్షించదగ్గ విషయంగా పేర్కొన్నారు. విద్యార్థి దశ నుండి ఏబీవీపీ సంగు పరివార్ క్షేత్రాలలో జాతీయవాదిగా పనిచేశారని పార్టీ శ్రేణులు వారి నాయకత్వంలో ముందుకెళ్తారని ఆశిస్తున్నారని అన్నారు . రామచంద్ర రావు నేతృత్వంలో రాబోయే ఎన్నికల్లో కాషాయం జండా రెపరెపలాడడం ఖాయం అని అన్నారు.

# ఎమ్మెల్యే రేవూరి పై ఆరోపణలు మానుకోవాలి



## కాంగ్రెస్ పార్టీ 16వ డివిజన్ అధ్యక్షులు - దుపాకి సంతోష్

గీసుగొండ జూలై 1 మేజర్ న్యూస్ (సూర్య): పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తూ బడుగు,బలహీన వర్గాల అభివృద్ధికి పాటు పడుతున్న పరకాల ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి పై చేస్తున్న దుష్ప్రచారాన్ని మానుకోవాలని గ్రేటర్ వరంగల్ 16 వ డివిజన్ అధ్యక్షులు దుపాకి సంతోష్ అన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి డివిజన్ పరిధిలోని కీర్తినగర్ లో మంగళ వారం నిర్వహించిన పత్రిక సమావేశాలో ఆయన మాట్లాడారు. డివిజన్లో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని బిఆర్ యస్ నాయకులు,స్థానిక కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ ఎంఎల్ఏ రేవూరి ప్రకాష్ రెడ్డి పై చేసిన ఆరోపణల్లో నిజం లేదని అన్నారు. గత బి.ఆర్.యస్ పాలనలో కమిషన్లకు,అక్రమాలకు పాల్పడి వాటిని కప్పి పుచ్చుకోవడానికి ఆరోపణలు చేస్తున్నరని ఆరోపించారు.పది సంవత్సరాలలో బి ఆర్.యస్ నాయకులు డివిజన్ లో చేసిన భూ కబ్జాలు, మోసాలు,ఆగాహిత్యాలకు వెలికి తీస్తే జైలు జీవితం గడిపాల్సివస్తుంద్దని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు కొండేటి కొమురు రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లెం సుధాకర్, గరీబ్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసారపు సారన్న ,జానపాక గ్రామ అధ్యక్షులు ఎండి జానీ,గొర్రెకుంట గ్రామ అధ్యక్షులు ల్యాదల్ల సంపత్ ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెక్క లక్ష్మీ రమేష్, అఫ్రీన్, అంకేశ్వరపు రాజు,పిట్టల అనిల్, మౌనిక, గ్రామ పార్టీ యూత్ అధ్యక్షులు అజీముద్దీన్,మచ్చర్ల శ్రీనివాస్ ఎండి అంజద్ మునుకుంట్ల ప్రభాకర్ వెంకట్ మధుసూదనా చారి,అవధూత శ్రీనివాస్, పరకాల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వల్లెం సాయి,ఏ.రవీందర్ ,గొట్టి ముక్కుల పరిపూర్ణ చారి శివరాత్రి చిన్న వెంకన్న,బిర్రు ప్రసాద్,గుర్రపు శ్యామ్, తక్కల్లపల్లి రాజశేఖర్, గొర్రె కరుణాకర్, సోషల్ మీడియా ఇంచార్జి ఉదయ్ కుమార్, క్రాంతి, భరద్వాజ్, ప్రణయ్ భాస్కర్, రాజు,సంజయ్, శివరాత్రి చిన్న వెంకన్న ఎస్కే హలీం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ పూర్తి

### అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 01 మేజర్ న్యూస్: జిల్లా వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో సన్న బియ్యం పంపిణీ పూర్తి చేసినట్లు అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. జూన్, జూలై, ఆగస్టు మూడు నెలలకు సంబంధించిన ప్రజా పంపిణీ (బియ్యం పంపిణీ) జూన్ మాసంలో పంపిణీ పూర్తయిందని ఆయన తెలిపారు. జయశంకర్ భూపాల పల్లికు సంబంధించి మొ త్తం 1,25,588 కార్డుదారులకు గాను 1,08,492 (86.38) కార్డు దారులకు 6356.524 మెట్రిక్ టన్నుల (89.6 శాతం) బియ్యాన్ని పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రేషన్ కార్డులకు సంబందొచి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేయబడుతుందని కొత్త కార్డుల జారీ ప్రక్రియ నిరంతర కొనసాగుతుందని తెలిపారు. ప్రస్తుతం జయశంకర్ భూపా లపల్లి జిల్లాకు సంబంధించి మొత్ 9,362 దరఖాస్తులను కొత్త కార్డు కొసం మీసేవ ద్వారా స్వీకరించడం జరిగిందని అన్నారు. అందులో 4,520 కార్డులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన 4,396 లబ్ధిదారులకు కార్డులను మంజూరు చేయడం జరిగిందని 16,803 దరఖాస్తులను కుటుంబ సభ్యుల చేర్పుల కొసం స్వీకరించడం జరిగిందని,అందులో 14,377 దరఖాస్తులను మంజూరు చేసినట్లు ఆయన వివరించారు. కొత్త రేషన్ కార్డు జారీ ప్రక్రియలో మధ్యవర్తి లేదా దళారులను ఆశ్రయించొద్దని, ఒకవేళ చట్టవ్యతిరేఖ పనులు చేసినట్టు గుర్తించినట్లయితే చట్ట రీత్యా చర్యలు తప్పవని అన్నారు.



## డాక్టర్లను సన్మానించిన ములుగు లయన్స్ క్లబ్

ములుగు, సూర్య ప్రతినిధి జూలై 1 (మేజర్ న్యూస్) : లయన్స్ క్లబ్ ఆఫ్ ములుగు ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా ములుగు జిల్లా ఆసుపత్రి లోని వైద్యులను మంగళవారం ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ మోహన్ లాల్, జిల్లా ఆస్పత్రి సూపరింటెంట్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ డే సందర్భంగా జిల్లా ఆస్పత్రి వైద్యులందరినీ సన్మానించడం అభినందనీయమని అన్నారు. లయన్స్ క్లబ్ ములుగు సభ్యులు ఈ ప్రాంతాలలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తుందని కొనియాడారు. ములుగు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ దొంత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ వృత్తి సాహసంతో కూడుకున్నదని డాక్టర్లు దైవంతో సమానమని అన్నారు. డాక్టర్స్ డే రోజున డాక్టర్లను సన్మానించడం ములుగు లయన్స్ క్లబ్ అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ ఆర్ఎంఓ, డాక్టర్ భూమిగారి మోహన్రావు, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ ఎం రాజా,డాక్టర్ కవిత, డాక్టర్ నిఖిల్, డాక్టర్ భరత్ రెడ్డి, డాక్టర్ అనిల్,డాక్టర్ దీక్షిత్, డాక్టర్ సాధన, డాక్టర్ హరీష్, డాక్టర్ శ్రవణ్ కుమార్ లయన్స్ క్లబ్ కార్యదర్శి లయన్ చుంచు రమేష్, కోశాధికారి లయన్ ఆడెపు రాజు, ఫాస్ట్ ప్రెసిడెంట్ మేరుగు రమేష్, లయన్ కొండి సాంబశివ, లయన్ సానికొమ్మ రవీందర్ రెడ్డి, లయన్ దొంతి రెడ్డి బలరాంరెడ్డి, లయన్ పింగిలి నాగరాజు, లయన్ రుద్రోజ్ వంశీ, లయన్ కాపిడి సంపత్ రావు, లయన్స్ సభ్యులు హాస్పిటల్ వైద్యులు సిబ్బంది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కేజీబీవీ, ఇందిరమ్మ ఇండ్లు, నర్సరీని పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



ఆత్మకూరు, జూలై 01, మేజర్ న్యూస్ సూర్య: ఆత్మకూరు మండలం తిరుమలగిరిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, ఇందిరమ్మ ఇండ్లు, నర్సరీని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మంగళవారం పరిశీలించారు. గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు చేపట్టిన నిర్మాణ పనులను పరిశీలించారు. సరిత అనే లబ్ధిదారుతో కలెక్టర్ మాట్లాడారు. ఏం పనులు చేస్తుంటారని కలెక్టర్ అడుగగా సరిత దంపతులు తాము వ్యవసాయం చేస్తామని సమాధాన మిచ్చారు. రైతు భరోసా జమ అయ్యిందా అని కలెక్టర్ అడుగగా రైతు భరోసా జమ అయినట్లు తెలిపారు. గ్రామంలో ఎంతమందికి ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణానికి మేస్త్రి ఎంత తీసుకుంటున్నారని, ఇసుక కంకర, తదితర మెటీరియల్ ను ఎక్కడినుండి తెచ్చుకుంటున్నారని కలెక్టర్ లబ్ధిదారులను అడిగి తెలుసు కున్నారు. అనంతరం గ్రామపంచాయతీ నర్సరీని కలెక్టర్ సందర్శించారు. నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించారు. ఏ ఏ రకాల మొక్కలను పెంచుతున్నారని, నర్సరీలో ఎన్ని మొక్కలు ఉన్నాయని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసు కున్నారు. కస్తూర్బా గాంధీ బాలికల





విద్యాలయం( కేజీబీవీ)ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. విద్యాలయంలోని ప్రిన్సిపల్ రూమ్, లైబ్రరీ, స్టోర్ రూమ్, డార్మెట్రీ, టాయిలెట్స్, తరగతి గదులు, డైనింగ్ హాల్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పదో తరగతి విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. ఏవైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ విద్యార్థినులను అడిగి తెలుసు కున్నారు. విద్యార్థినులతో కలిసి జిల్లా కలెక్టర్ భోజనం చేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, స్థానిక తహసిల్దార్ జగన్ మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఎంఈఓ విజయ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

ఆత్మకూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన పలు వివరాలను డాక్టర్ చైతన్య అడిగి తెలుసు కున్నారు. ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది, మందులు, ఓపి సేవలను గురించి వైద్యులను కలెక్టరు అడిగి తెలుసు కున్నారు.



## వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగం పెంచాలి

### మండలాల్లో సంఘాలను ఎంపిక చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 01 మేజర్ న్యూస్: వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగానికి సంఘాలను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో రైతు ఉత్పత్తి సంఘాలకు, మహిళా స్వయం సహాయక సంఘాలకు, సహకార సంఘాలకు డ్రోన్స్ పంపిణీపై వ్యవసాయ, ఉద్యాన, సహకార, డిఆర్డీఓ, నాబార్డ్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్. మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయంలో ఆధునిక సాంకేతి కతను ప్రోత్సహించేందుకు డ్రోన్ల వినియోగంపై చర్యలు వేగవంతం చేయా లని సూచించారు. జిల్లాలో పంపిణీ చేసేందుకు 12 డ్రోన్లు అందుబాటులో ఉన్నాయని, వాటిని మండలాల వారీగా ఒక్కో మండలానికి ఒక డ్రోన్ చొప్పున పంపిణీ చేయాలని తెలిపారు. ఇందుకోసం విజయవంతంగా నడుస్తున్న రైతు ఉత్పత్తి సంఘాలు, మహిళా స్వయం సహాయక సంఘాలు, సహకార సంఘాల నుండి సభ్యులను ఎంపిక చేయాలని ఆదేశించారు. ఈ మూడు కేటగిరీల సంఘాలను ప్రామాణికంగా తీసుకుని మండలానికి ఒకటి చొప్పున అన్ని మండలాలకు అందేలా డ్రోన్లు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, వ్యవసాయ శాఖ ఏడీఏ బాబు, ఉద్యాన వనశాఖాధికారి సునీల్ కుమార్, డిఆర్డీఓ బాలకృష్ణ, డీసీఓ వాల్యా నాయక్, నాబార్డు ఈజిఎం చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విపత్తుల నేపథ్యంలో ఒక్క ప్రాణ నష్టం కూడా జరగకుండా సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలి

### ప్రజలకు ముందు జాగ్రత్త చర్యలపై అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, సూర్యప్రతినిధి జూలై 1 (మేజర్ న్యూస్): విపత్తుల నేపథ్యంలో



ఒక్క ప్రాణ నష్టం కూడా జరగకుండా సహాయక చర్యలు చేపట్టుటకు సిద్ధంగా ఉండాలనీ, గోదావరినది, జంపన్న వాగు పరిసర ప్రాంతాల ప్రజలకు ముందు జాగ్రత్త చర్యలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జాతీయ విపత్తు ప్రతిస్పందన బృందం (ఎన్డీఆర్ఎఫ్) ను కోరారు. మంగళవారం జాతీయ విపత్తు ప్రతిస్పందన బృందం జిల్లాకు విచ్చేసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలోని రామప్ప, లక్నవరం సరస్సులు, గోదావరి నది, జంపన్నవాగు నీటి ప్రవాహం గతంలో జరిగిన సంఘటనల గురించి ఎన్డీఆర్ఎఫ్ బృందంనకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ10వ బెటాలియన్, విజయవాడ కమాండెంట్ ప్రసన్న కుమార్ ఆదేశాల ప్రకారం ఆర్ఆర్సి హైదరాబాద్ నుండి ఇన్స్పెక్టర్ ముకేష్ కుమార్ కమాండర్, ఏఎస్ఐ సుధీర్, హెడ్ కానిస్టేబుల్ జగదీష్ తో 28 మంది ఒక టీం జూలై, ఆగస్టు, సెప్టెంబర్ మూడు మాసంల వర్షకాలం ముగిసే వరకు జిల్లాలో ఉంటుందని అన్నారు. గోదావరి నది, జంపన్న వాగు పరిసర ప్రాంతాలు ఊరటం, నార్లాపూర్, మేడారం నీటి ప్రవాహ ప్రాంతాలను పరిశీలించి, అకాల వర్షం, విపత్తుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎన్డీఆర్ఎఫ్ బృందంను కోరారు. ఎన్డీఆర్ఎఫ్



బృందంనకు కావలసిన అన్ని ఏర్పాట్లను సమకూర్చాల్సిందిగా జిల్లా పంచాయతీ అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి దేవ రాజ్, కలెక్టరేట్ డి సెక్షన్ పర్యవేక్షకులు శివకుమార్, ఎన్డీఆర్ఎఫ్ బృందం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజ హితం కోరేవారు వైద్యులు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ సూర్య ప్రతినిధి, జూలై 01, మేజర్ న్యూస్ సూర్య : సమాజ హితం కోరే వైద్యులను గౌరవించడం ధర్మమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం డాక్టర్స్ డే పురస్కరించుకొని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జనగామ బ్రాంచ్ ఆధ్వర్యంలో డాక్టర్ బాలాజీ అధ్యక్షతన నిర్వహించిన రక్తదాన శిబిరంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రక్త దాన శిబిరం ఏర్పాటు చేసిన ఐఎంఏ, కెమిస్ట్స్ లను అభినందించారు. ప్రభుత్వ పథకాలు




అమలు చేయడం లో ఐఎమ్ఎ సహకరించాలని కోరారు. రక్త దాతలకు కలెక్టర్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. తొలుత స్వాగతం తెలిపిన సీనియర్ డాక్టర్ డి. లవకుమార్ రెడ్డి, డాక్టర్ బి సి రాయ్ గురించి ప్రస్తావిస్తూ డాక్టర్స్ డే విశిష్టతను గురించి వివరించారు. జిల్లా వైద్యాధికారి డా. మల్లికార్జున్ రావు మాట్లాడుతూ ఐఎంఏ వైద్యుల సహనశీలత సౌజన్య గుణాలను అభినందించారు. ప్రభుత్వ కార్యక్రమాలను సఫలం చేయడంలో వైద్యులు సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా శిబిరంలో 56 మంది రక్తదానం చేసినట్లు రక్త నిధి వైద్యాధికారి డా పి. కరుణాకర్ రాజు తెలిపారు. ప్రభుత్వ వైద్యశాల చీఫ్ పాథాలజిస్ట్ డా అన్వర్, డా. ఏ. శ్రీనివాస్, పుర ప్రముఖులు కన్న పరశురాములు, డా. కల్నల్ మాచర్ల బిక్షపతి, క్రిష్ణ జీవన్ బజాజ్, కెమిస్ట్స్




అసోసియేషన్ దేవరాజ్ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో డాక్టర్. సీహెచ్. రాజమౌళి, కెమిస్ట్స్ కార్యదర్శి క్రిష్ణ, దోర్నాల వెంకటేశ్వర్లు, డాక్టర్. కనకరాజు, డాక్టర్. వెంకటాచలం, డాక్టర్. ప్రదీప్, డాక్టర్.సృజన్, డాక్టర్. స్వప్నా రాథోడ్, డాక్టర్ . రజినీ, డాక్టర్ మౌనిక, డాక్టర్ . అనూష, డాక్టర్. ప్రీతీ దయాళ్, డాక్టర్. స్వప్న ఐ ఎం ఏ కార్యదర్శి డాక్టర్. ఏ. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





## రోడ్లు, భవనాల ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన స్వరూప రాణి

జనగామ సూర్య ప్రతినిధి, జూలై01, మేజర్ న్యూస్ సూర్య: జనగామ రోడ్లు, భవనాల ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ గా స్వరూప రాణి మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ను మర్యాద.పూర్వకంగా కలిసి పూలబోకే ను అందజేశారు.

## కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు ల వెరిఫికేషన్ వేగవంతం చేయండి

### డి ఫాల్టర్ రైస్ మిల్లర్ల జాబితాను సిద్ధం చేయండి

### రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం చర్యలు వేగవంతం చేయాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్, జూలై 01, మేజర్ న్యూస్ సూర్య: మీసేవ కేంద్రాల ద్వారా స్వీకరించిన కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల వెరిఫికేషన్ వేగవంతం చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళ వారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో డిఫాల్టర్ రైస్ మిల్స్, రేషన్ కార్డుల పంపిణీ ,భూభారతి దరఖాస్తు పరిష్కారం, వన మహోత్సవం ఏర్పాట్ల పై తహసిల్దార్లు, డిఎంసివిల్ సప్లయి , డిసిఎస్ఓ లతో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మండలంలో ఉన్న డిఫాల్టర్ రైస్ మిల్లర్ల జాబితాను సిద్ధం చేయాలని,సంబంధిత మిల్లర్ల పై రీవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారంగా చర్యలు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామ సభలు, మీ సేవ కేంద్రాల ద్వారా స్వీకరించిన కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల వెరిఫికేషన్ వేగవంతం చేయాలని,రేషన్ కార్డుల్లో నెంబర్ యాడ్ చేయుట అంశాలపై పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. రేషన్ షాప్ ల ఖాళీల భర్తీ కై ప్రభుత్వ నిబంధానల మేరకు ఖాళీలను భర్తీ చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆర్డీవోలను ఆదేశించారు. రేషన్ కార్డు లబ్ధిదారులలో డెత్ కేసులు ఉన్నట్లయితే గ్రామపంచాయతీల నుండి నివేదికలు సేకరించి వాటిని పర్యవేక్షించి పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూభారతి ధరకాస్తు పరిష్కారం పై సంబంధిత తాసిల్దార్లతో మాట్లాడుతూ వివిధ మండలాలలో రెవెన్యూ సదస్సుల నిర్వహణలో సేకరించిన దరఖాస్తుల ఆన్లైన్ నమోదు పనులు వేగవంతం చేయాలని సంబంధిత తాహాసిల్దార్లను ఆదేశించారు. జిల్లాలో మహిళా శక్తి స్వయం సహాయక బృందాల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు కల్పించే ఉద్దేశ్యంతో మహిళా పెట్రోల్ బంక్ స్థాపనకు ప్రభుత్వ స్థలాలను గుర్తించి నివేదికలు సమర్పించాలని తహసిల్దారులను ఆదేశించారు. పీఎం కుసుమ ప్రాజెక్ట్ కింద సోలార్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా విరివిగా మొక్కలు నాటేందుకు ఒక్కొక్క మండలానికి 5 ఎకరాల చొప్పున ప్రభుత్వ స్థలాన్ని సేకరించి గ్రీనరీ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీక్షలో వరంగల్ ,నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, డీసిఎస్ఓ కిష్టయ్య,డి ఎం సివిల్ సప్లయ్ సంధ్యారాణి, సంబంధిత మండలాల తహసీల్దార్లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి మనందరి బాధ్యత

### ఆదర్శంగా వెన్నారం ప్రభుత్వ పాఠశాల

### అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరుశాతం పెంచేలా చర్యలు తీసుకోవాలి

### న్యూట్రిషన్,ఎడ్యుకేషన్ అంశాలపై ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలి,

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

డోర్నకల్ జూలై01: మేజర్ న్యూస్ (సూర్య): జిల్లాలోని డోర్నకల్,కురవి మండలలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. మండలంలోని వెన్నారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం సందర్శించి పిల్లలకు నాణ్యమైన మంచి





న్యూట్రిషన్ ఫుడ్ అందించాలని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పరిశీలన, వెన్నారం ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలనుపరిశీలించి గ్రామస్తుల సహకారంతో పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం గణనీయంగా పెంచుటలో గ్రామస్తుల భాగస్వామ్యాన్ని గుర్తించి గ్రామస్తులను అభినందించారు.రెండు పాఠశాలల్లోని భౌతిక వనరులను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి తగిన సూచనలు చేసినారు.అధేవిధంగా మన్నెగూడెం జిల్లా పరిషత్ హైస్కూల్ ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పాఠశాలలో ఏ .ఐ ద్వారా బోధింపబడుతున్న మ్యాథమెటిక్స్ ఇతర సబ్జెక్టులను విద్యార్థులు ఏ విధంగా నేర్చుకుంటున్నారో పరిశీలించి వారి పరిజ్ఞానాన్ని తెలుసుకున్నారు.ఉపాధ్యాయులు ఈ విద్యాసంవత్సరం పాఠశాలలో అడ్మిషన్లను గణనీయంగా పెంచినందుకు వారిని అభినందించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా విద్యా శాఖ అధికారి ఏ.రవీందర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆరోగ్య తెలంగాణ దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 01, మేజర్ న్యూస్ సూర్య: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ద్వారా వైద్యవృత్తికి న్యాయం చేకూర్చడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అన్నారు. బి ఎస్ రాయ్ వైద్యరంగంలో చేసిన సేవలు గుర్తుగా జులై 1న భారతదేశంలో డాక్టర్స్ డే నిర్వహించుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో డాక్టర్స్ డే పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజలను చేసి కలెక్టర్ ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరై జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా వైద్య అధికారులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి పేదవాడికి వైద్యం అందాలని , ఆరోగ్య తెలంగాణ దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. తాను కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం అయ్యానని ,ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయ్యేవిధంగా ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీని ప్రోత్సహించాలని కోరారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు వినియోగించు కోవాలని, ప్రతి వైద్యుడు అంకితభావంతో ప్రజలకు మెరుగు మెరుగైన సేవలు అందించాలన్నారు. అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కరోనా సమయంలో డాక్టర్ల యొక్క సేవలు మరువలేనివని అందరికీ జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. కాకతీయ వైద్య కళాశాల ప్రిన్సిపల్ కె. రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.సి రాయ్ సేవలు మర్చిపోలేవని, ప్రతి పేదవానికి వైద్య సేవలు అందాలని, ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగంలో







ఎన్నో మార్పులు తీసుకొస్తునది పేర్కొన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ . అప్పయ్య మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా ,సమన్వయం తో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిద్దామని, ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించేలా, నమ్మకం కలిగేలా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య, కాకతీయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కె. రామ్ కుమార్ రెడ్డి, అడిషనల్ వైద్య అధికారిడాక్టర్ టి.మదన మోహన్ రావు, జిల్లా ఇమ్మ్యూనిజషన్ అధికారి డాక్టర్ మహేందర్ , జిల్లా క్షయ వ్యాధి నివారణాధికారి డాక్టర్ హిమబిందు, ప్రోగ్రామ్ అధికారి ఎం సి హెచ్ డాక్టర్ మంజుల, ప్రోగ్రామ్ ఆఫీసర్ ఇన్ సిడి డాక్టర్ అహ్మద్ ను జిల్లా కలెక్టర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. హన్మకొండ జిల్లాలో పనిచేస్తున్నటు వంటి వైద్యులలో హాస్టల్స్ మరియు స్కూల్స్ సందర్శన ఎక్కువ చేసిన డాక్టర్స్ ను, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం లో టిడి ఏ ఆర్ వి అస్వ అందుబాటులో ఉంచినటువంటి మరియు అత్యధిక సంఖ్యలో ఇంజక్షన్లు ఇచ్చినటువంటి ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరాల కు ప్రశంసా పత్రాలు అందజేశారు. వైద్యుల క్రీడా ఉత్సవాలలో బహుమతులు పొందిన వైద్యులకు ప్రశంస పత్రము ,కప్ బహుకరించారు. కార్యక్రమంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, బస్తీ, పల్లె దవాఖాన వైద్యాధికారులు, ఆర్ బి ఎస్ కే వైద్యాధికారులు, అడ్మినిస్ట్రేటివ్ అధికారి శ్రీ కోలా రాజేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రభుత్వ కళాశాలల్లో సౌకర్యాలు కల్పించాలి

### విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూలై 01 మేజర్ న్యూస్: ప్రభుత్వ ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాలలల్లో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పనకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ చాంబర్ లో ఇంటర్మీడియట్ కళాశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థుల సౌకర్యార్థం కనీస మౌలిక సదుపాయాలు కల్పనపై విద్యా, టిజిడబ్ల్యూఐడిసి ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూనియర్ కళాశాలల్లో కనీస సౌకర్యాలు కల్పనకు జిల్లాలోని 5 జూనియర్ కళాశాలలకు రూ. 41.07 లక్షల ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులతోమౌలిక సదుపాయాలు కల్పనకు ప్రతిపాదనలు అందచేయాలని ప్రిన్సిపాల్స్ ను ఆదేశించారు. ఈ నిధులతో సివిల్ మరమ్మతులు, ఎలక్ట్రికల్, మంచినీరు, పారిశుధ్య కార్యక్రమాలు వివిధ సదుపాయాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకన్న, డీఈఓ రాజేందర్, టీజడబ్ల్యూఐడిసి డిఈ రామకృష్ణ, ఏఈ మహేందర్, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఘన నివాళులు

### గుండెపోటుతో మృతిచెందిన వీడియో జర్నలిస్ట్ హరిణి రామ్ ప్రసాద్

### మృతదేహానికి గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో పూలమాలలు వేసి నివాళులర్పించిన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాధ్యులు, వివిధ యూనియన్ల నేతలు, జర్నలిస్టులు

### గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ తరపున 25 వేల రూపాయల తక్షణ సాయం



హనుమకొండ టౌన్ , జూలై 01, మేజర్ న్యూస్ సూర్య: గుండెపోటుతో మృతిచెందిన సీనియర్ వీడియో జర్నలిస్టు హరిణి రామ్ ప్రసాద్ మృత దేహానికి మంగళవారం ఉదయం ఎంజీఎం ఆస్పత్రిలో పోస్ట్ మార్టం నిర్వహించిన అనంతరం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కు తరలించారు. క్లబ్ లో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్





అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారం సదయ్యలు రామ్ ప్రసాద్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని కుటుంబసభ్యులను ఓదార్చారు. రామ్ ప్రసాద్ కు నివాళులు అర్పించిన వారిలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపల్లి మధు, టీయూడబ్ల్యూజే(143) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీఆర్ లెనిన్, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, సీనియర్ జర్నలిస్టులు సీహెచ్ సుధాకర్, మెండు రవీందర్, వేముల రాజేశ్వర్ రావు, పొగాకుల అశోక్, బూరం ప్రశాంత్, దొంతు నవీన్, తిరుపతి, రాజు, వేణు,కిషోర్, వీడియో జర్నలిస్టులు తిరుమల్,రామ్ చందర్, సుధీర్, రామరాజు,ప్రదీప్, వాజీద్,రాజు, వంశీ,సుధాకర్, రాజ్ కుమార్, క్లబ్ కోశాధికారి బొల్ల అమర్,ఉపాధ్యక్షుడు బొడిగె శ్రీను, ఈసీ మెంబర్లు ఎండీ నయీంపాషా, అంజనేయులు, దిలీప్ తదితరులు రామ్ ప్రసాద్ అమర్ రహే అని నినాదాలు చేసి 2 నిమిషాలు మౌనం పాటించారు.

# కేటిపిపి కాలనీలో చోరీ

8 మంది ఎడిఈ స్థాయి అధికారుల ఇళ్లలో దొంగతనం

ఏడిఈ వంశీధర్ ఇంట్లో 3 లక్షల అపహరణ

కొంపెల్లి వైపు ప్రహరీ గోడ దూకి కాలనీలోకి ప్రవేశించిన దొంగలు

రాత్రి 2 గంటలకు వెళ్లి 4 గంటలకు బయటికి

సీసీ కెమెరాల్లో కనిపించిన మాస్కులు ధరించిన నలుగురు దొంగలు

బైకు ఎత్తుకెళ్లేందుకు విఫలయత్నం

సంఘటన స్థలాన్ని సందర్శించిన

భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు

చోరీ జరిగిన ఇళ్లలో క్లూస్ టీం తనిఖీలు

కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న గణపురం పోలీసులు



గణపురం జులై 01 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం కేటిపిపి కాలనీలో సోమవారం రాత్రి దొంగతనం జరిగింది. ఇతర ప్రాంతాల్లో నివాసముండే ఏ డి ఈ స్థాయి అధికారుల ఇండ్లను టార్గెట్ చేసి చోరీకి పాల్పడ్డారు. పూర్తి వివరాల్లోకి వెళితే కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం కొంపెల్లి వైపు ప్రహరీ గోడ దూకిన దొంగలు ఏ డి ఈ లు నివాసముండే ఇళ్ల తాళాలను పగలగొట్టి దొంగతనాలకు పాల్పడ్డారు. వంశీధర్ అనే ఏడిఈ ఇంట్లో రూ. మూడు లక్షలు అపహరించారు. ఈమధ్యే ఆయనకు చీటీ డబ్బులు రాగా ఇంట్లో భద్రపరచి నట్లు తెలిసింది. మిగతా ఏడీఈలు రాములు, వనజ రాని, శ్రీనివాసరావు హరగోపాల చారి, తిరుపతి, నవీన, వేణు ల ఇళ్లలో పెద్దగా నగదు దొరకకపోవడంతో బీరువాల తాళాలు పగలగొట్టి సామాగ్రి చిందర వందర చేశారు. అదేవిధంగా ఒక ద్విచక్ర వాహనాన్ని కూడా ఎత్తుకెళ్లే ప్రయత్నం చేసి ప్రహరీ పైనుండి తీసుకెళ్లే ప్రయత్నం చేయగా అది విఫలం కావడంతో బైకును అక్కడే వదిలి వెళ్లారు. ఇదిలా ఉండగా కొంపల్లి వైపు నుండి రాత్రి రెండు గంటలకు లోపలికి





ప్రవేశించిన దొంగలు సుమారు రెండు గంటల అనంతరం తెల్లవారుజామున నాలుగు గంటలకు బయటకు వెళ్లినట్టు సీసీ కెమెరాల్లో రికార్డయింది. మొత్తం నలుగురు వ్యక్తులు మాస్కులు ధరించినట్లు సీసీ కెమెరాల్లో కనిపించింది. సంఘటన స్థలాన్ని భూపాలపల్లి డి.ఎస్.పి అవిరినేనీ సంపత్ రావు సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. చోరీ జరిగిన ఇళ్లలో క్లూస్ టీమ్స్ రంగంలోకి దిగి తనిఖీలు చేపట్టారు. బాధితుల నుండి ఫిర్యాదు స్వీకరించిన గణపురం ఎస్ఐ రేఖ అశోక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలోని కాలనీలోవరుసగా 8 ఇండ్లలో చోరీ జరగడం సంచలనం రేపింది. చోరీ విషయమై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రేఖ అశోక్ తెలిపారు.





## శివకుమార్ కి ఘన సన్మానం

తొర్రూర్ జూలై 1 మేజర్ న్యూస్ (సూర్య) : ఐఐటీలో సీటు సాధించిన విద్యార్థి శివకుమార్ కి గౌడ సహకార పరపతి సంఘం అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్ గౌడ్ ప్రధాన కార్యదర్శి జలగం శ్రీనివాస్ గౌడ్ కోశాధికారి బాల గాని నరసయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సంఘ సభ్యుడు రాయి పెల్లి యాకయ్య కుమారుడు రాయిపెల్లి శివకుమార్ ఐఐటి గౌహతిలో సీటు సాధించిన సందర్భంగా శివకుమార్ ని శాలువా,మెమొంటో తో ఘనం గా సత్కరించారు ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిదులుగా విచ్చేసిన గోపా జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్ ,డివిజన్ అధ్యక్షులు తాళ్లపెల్లి రమేష్ గౌడ్ సంఘ అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్ గౌడ్ లు సంయుక్తంగా మాట్లాడుతూ ప్రతిభకు పదును పెట్టి ఐఐటీలో సీటు సాధించడం చాలా అభినందనీయం అని శివకుమార్ ఐఐటీలో బాగా చదువుకొని మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. తాళ్ళపల్లి రమేష్ గౌడ్ ప్రత్యేకంగా మాట్లాడుతూ శివకుమార్ ప్రాథమిక విద్యాభ్యాసం స్థానికంగా ఉన్న మా వికాస్ ఉన్నత పాఠశాలలో చదువుకోవడం మా విద్యార్థి సీటు సాధించడం ఆనందంగా గర్వంగా ఉందని ఆశీస్సులు అందజేశారు. అనం



తరం శివకుమార్ మాట్లాడుతూ ఇంతమంది గౌడ బాంధవుల మధ్య సన్మానం అందుకోవడం సంతోషంగా ఆనందంగా ఉందని రాబోయే కాలంలో బాగా చదువుకొని మంచి పేరు తెచ్చుకుంటానని అన్నారు ఈ సందర్భంగా అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో సంఘ పెద్దలు తాళ్ళపెల్లి హేమాద్రి గౌడ్,శీలం లింగన్న గౌడ్ ,మోడెం వెంకన్న గౌడ్,పెరుమాళ్ళ చక్రపాణి గౌడ్, చిత్తలూరి సతీష్ గౌడ్, పెరుమాళ్ళ యాదగిరి గౌడ్,పెరుమాండ్ల రమేష్ గౌడ్ మోడెం సోమనర్సయ్య గౌడ్, గండి సతీష్ గౌడ్, కన్నా రాములు గౌడ్,బొమ్మెర సోమయ్య గౌడ్ పాడిశెట్టి ఉదయకుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## నేటి నాగరికతను మరింత పునికిపుచ్చుకొని

# లంబాడిజాతి బిడ్డలు ఎదగాలి

ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షుడు వీరన్న నాయక్

ఘనంగా ఎల్ హెచ్ పి ఎస్ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నెల్లికుదురు జూలై 1 మేజర్ న్యూస్(సూర్య) : నేటి నాగరికతను మరింత పునికి పుచ్చుకొని లంబాడి జాతి బిడ్డలుఅభివృద్ధి దిశగా ఎదగాలని లంబాడి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు జాటోతువీరన్న నాయక్ అన్నారు.మంగళవారం ఎల్ హెచ్ పి ఎస్ వ్యవస్థాపక సభ్యులు భూక్య నెహ్రూ నాయక్ తోకలిసి మండలనాయకులు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి,లంబాడి హక్కులపోరాటసమితి జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూలంబాడి హక్కుల కోసం పోరాడి ఏర్పరచుకున్న లంబాడి హక్కుల పోరాట సమితి విజయవంతంగా29

# నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు

కాంగ్రెస్ పార్టీ యువనాయకులు ఆకుతోటసతీష్

విద్యార్థులకు టీషర్టు ,షూ ల పంపిణీ




నెల్లికుదురు జూలై1మేజర్ న్యూస్(సూర్య): ప్రభుత్వ పాఠశాలల్లోవి ద్యార్థు లకు అవసరమైన సౌకర్యాలతో పాటునాణ్యమైన విద్యను అందిస్తే ప్రయో జకులుఅవుతారని ఆకుతోట సతీష్ అన్నారు.మంగళవారం మండలంలోని రామన్నగూడెం గ్రామపరిషత్ ప్రాథమికఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 56 మందికి టీ షర్టు షూలు లేవని హెచ్ఎం కోరగా తక్షణమే స్పందించి పిల్లలందరికీపంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సరైనటువంటి సౌకర్యాలు సరైనటువంటివిద్య అందించినట్లయితే నేటి విద్యార్థులు రేపటి దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే వ్యక్తులుగా తయారవుతారని అన్నారు. హెచ్ఎం మచ్చ సోమయ్య మాట్లాడుతూ మేము అడిగిన వెంటనే తక్షణమే సహాయం అందించిన దాత ఆకుతోటసతీష్ కి ప్రత్యేకధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గ్రామప్రజలు తదితరులుపాల్గొన్నారు.

సూర్య


# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరగాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

## ఆత్మకూరు మండలం అక్కంపేటలోని అంగన్వాడి కేంద్రం, ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించిన జిల్లా కలెక్టర్




ఆత్మకూరు, జూలై 01, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ సంఖ్యలో విద్యార్థుల నమోదు పెరిగే విధంగా చర్యలు చేపట్టాలని హనుమ కొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండలం అక్కంపేటలోని అంగన్వాడీ కేంద్రం, పీఎంశ్రీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించి తనిఖీ చేశారు. ముందుగా అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన చిన్నారుల అభ్యసన విధానం గురించి అంగన్వాడీ టీచర్ ను అడిగి తెలుసు కున్నారు. చిన్నారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రానికి సంబంధించి రికార్డులను గురించి విచారించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఒకటి, రెండు, ఐదవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. పాఠ్యపుస్తకాలు, యూని ఫామ్స్ ఇచ్చారా అని విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. ఎఫ్ఆర్ఎస్ ద్వారా అటెండెన్స్ తీసుకుంటున్న విధానం గురించి పాఠశాల ప్రధానో పాధ్యాయుడిని కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు సంబంధించి కే స్టడీ నమోదు చేస్తున్నారా అని ఉపాధ్యాయులను



కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. కిచెన్ షెడ్ ను పరిశీలించి విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి ఏం వండుతున్నారు అని వంట నిర్వాహకురాలిని అడిగి తెలుసు కున్నారు. స్థానికులు తమ కాలనీకి రోడ్డు వేయించాలని కలెక్టర్ ను కోరగా పంచాయతీ కార్యదర్శి కి ప్రతిపాదనలు అందజేయాలని సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ సంభాషించారు. ఎంతమంది విద్యార్థులు పాఠశాలకు వచ్చారని, ఫేషియల్ అటెండెన్స్ తీసుకున్నారా అని ఉపాధ్యాయులను అడిగి తెలుసు కున్నారు. జిల్లా పరిషత్ పాఠశాలకు సంబంధించిన భవనం గురించి ఆరా తీసిన కలెక్టర్ ప్రాథమిక పాఠశాలకు ఆ పాఠశాల భవనాన్ని ఇవ్వాలని సూచించారు. డైనింగ్ హాలులో ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజనం సిద్ధం చేస్తుండగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నారా అని కలెక్టర్ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థుల ఫేషియల్ అటెండెన్స్ ను తప్పని సరిగా నమోదు చేయాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని తెలిపారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధను తీసుకోవాలని, కేస్ స్టడీని నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరగాలని సూచించారు.కలెక్టర్ వెంట విద్యాశాఖ అధికారి వాసంతి, ఆత్మకూరు తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ విజయ్ కుమార్, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటాం

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్, జూలై 01, మేజర్ న్యూస్ సూర్య: ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లో విద్యా శాఖ అధికారి జ్ఞానేశ్వర్ తో కలిసి కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిఇఓ ఆమోదంతో గవర్నింగ్ బాడీ రిజోల్యూషన్ ప్రకారమే ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు వసూలు చేయాలన్నారు. పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, స్కూల్ డ్రెస్సులు, షూస్ లాంటివి అమ్మకాన్ని నిషేధించాలన్నారు.విద్యార్థులకు మెరుగైన విద్య అందించడంతో పాటు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతులు కల్పించా లన్నారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిశుభ్రత పాటించాలని, బోగివిల్లా వంటి మొక్కలతో పాఠశాలల్లో ప్లాంటేషన్ చేయాలన్నారు. అగ్నిమాపక యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని ప్రతిరోజు ఫుడ్ కమిటీ చెక్ చేయించా లన్నారు. యూనిసెఫ్ సహకారంతో నిర్వహిస్తున్న స్నేహ క్లబ్లను ప్రైవేట్ పాఠశాలల్లో కూడా ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన ఎస్సీఈఆర్టీ పుస్తకాలను వినియోగించి విద్యార్థులకు బోధించాలన్నారు. జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసి అన్ని అమలయ్యేలా పర్యవేక్షిస్తామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఈఓ జ్ఞానేశ్వర్, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పక్కాగా పారిశుద్ధ్య నిర్వహణ

## భూగర్భ జలాల పెంపుకు చర్యలు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ సూర్య ప్రతినిధి, జూలై 01, మేజర్ న్యూస్ సూర్య: జిల్లా లోని అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సమర్థవంతంగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. మంగళవారం సెంటర్ ఫర్ గుడ్ గవర్నస్ కార్యక్రమం కిందతమిళనాడు నుండి సర్పంచ్, బ్లాక్ ప్రెసిడెంట్, అధికారులు జిల్లా కి క్షేత్రస్తాయి పరిశీలన కై రాగా.వారిని లింగాల ఘణ పురం మండలం నెల్లుట్ల గ్రామానికి డిపోఓ స్వరూప తీసుకెళ్లి తడి పొడి చెత్త, పారిశుధ్య నిర్వహణ, నర్సరీ లో మొక్కల పెంపకం జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం జడ్పీ కార్యాలయనికి వచ్చిన తమిళనాడు బృందం తో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్₹ మాట్లాడుతూ జిల్లా లోని ప్రతీ గ్రామపంచాయతీ లో జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ, తడి పొడి చెత్త నిర్వహణ ద్వారా వస్తున్న ఆదాయం, నర్సరీలో మొక్కల పెంపకం విధానం, భూగర్భ జలాల పెంచేందుకు ఇంకుడు గుంతల నిర్మాణం, తద్వారా పెరిగిన ఆయకట్టు, పంటల సాగు,పక్కాగా శానిటేషన్ నిర్వహణ వల్ల సీజనల్ వ్యాధులను అరికడుతున్న తీరును సర్పంచ్ బృందానికి కలెక్టర్ వివరించారు. కార్యక్రమం లో జడ్పీ సీఈఓ మాధురి షా, డిపిఓ స్వరూప తదితరులు పాల్గొన్నారు





## జిల్లా విద్యాశాఖ అధికారిగా దురిశెట్టి చంద్రకళ



ములుగు, సూర్యప్రతినిధి జులై 1 (మేజర్ న్యూస్): ములుగు జిల్లా విద్యాశాఖ అధికారిగా దురిశెట్టి చంద్రకళ ను నియామకం చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేసిన జి.పాణిని గత నెల 16న ఏసీబీ అధికారులు కస్టడికి తీసుకోవడంతో జిల్లా విద్యాశాఖ అధికారి పోస్టుకు ఖాళీ ఏర్పడిందని, ఈ సందర్భంలో హనుమకొండలో జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న డి.వాసంతికి బాధ్యతలు అప్పగించగా ఆమె విధులలో చేరకపోవడంతో జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారిగా పనిచేస్తున్న దురిశెట్టి చంద్రకళకు ములుగు జిల్లా విద్యాశాఖ అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగించినట్లు కలెక్టర్ తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేత



గీసుగొండ జూలై 01 మేజర్ న్యూస్ (సూర్య)మరియాపురం గ్రామానికి చెందిన కొడగాని శ్రీనాథ్ ఇటీవల మరణించారు.విషయం తెలుసుకున్న ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని పంపగా కాంగ్రెస్ నాయకు అల్లం మర్రెడ్డి,వీరగోని రాజ్కుమార్ బాధిత కుటుంబానికి అందచేశారు.కార్యక్రమంలో దౌడు రాజేష్,పూర్ణ చందర్,దిలీప్ రెడ్డి,బిట్ల శివ,అడ్డాల దశరథ్, నాగరాజు,రాజు, సతీష్,వంశీ, మోహన్ రావు,రాజేందర్, కార్తీక్, అశోక్, ప్రమోద్ అశోక్, మల్లయ్య తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



వర్ధన్నపేట జూలై 01 (మేజర్ న్యూస్ సూర్య) : అవినీతి పరులు గుట్టు బట్ట బయలు చేస్తున్న వాస్తవాలు నిర్భ యంగా తేల్చి చెప్పే ఛానల్లపై దాడి చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ గుండాలపై కఠిన చర్యలు తీసుకోవాలని వర్ధన్న పేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జి చాడా మరియసురేఖ తెలిపారు. మంగ ళవారం వర్ధన్నపేట పట్టణంలో మరి యసురేఖ విలేకరులతో మాట్లాడుతూ అదికారం పోయిన తరువాత మతిభ్రమించి బిఆర్ఎస్ నాయక లు భౌతిక దాడులకు పాల్పడుతున్నరన్నారు. పోన్ ట్యాపింగ్ వ్యవహారం ఎవరికి ఉచ్చు బిగిస్తుందోనని దాడులకు పాల్పడుతున్నరసన్నారు. ప్రజాస్వా మ్యంలో ఉన్నమని విషయాన్ని మర్చిపోవద్దని ఇలాంటి దాడులు మరల పురావృత్తమైతే ప్రజలే బుద్ధి మిమ్మల్ని కఠినంగా శిక్షిస్తారని అన్నారు.

# ఆయిల్ ఫామ్ మొక్కలు సాగు చేయాలి




### జిల్లా హార్టికల్చర్ అధికారి సంజీవ రావు

తాడ్వాయి జూలై 01మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని రైతులందరూ సంప్రదాయ పంటలతో పాటు ఆయిల్ ఫామ్ మొక్కలు సాగు చేయాలని జిల్లా హార్టికల్చర్ అధికారి సంజీవరావు అన్నారు. మంగళవారం నార్లపూర్ రైతు వేదికలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి రాజకుమార్ ఆధ్వర్యంలో జరిగిన రైతు సమావేశంలో జిల్లా హార్టికల్చర్ అధికారి సంజీవ రావు మాట్లాడుతూ రైతులు పూలు, పండ్ల తోటలతో అధిక ఆదాయం పొందాలని హార్టికల్చర్ డిపార్ట్మెంట్ అందిస్తున్నా సబ్సిడీ లు ఉపయోగించుకోవాలన్నారు. ఉద్యాన వన పంటలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.ఈకార్యక్రమం లో తాడ్వాయి హార్టికల్చర్ అధికారి శ్రీకాంత్,మాజీ సర్పంచ్ బాబురావు,చెర్ప రవీందర్, సిద్దబోయిన అరుణ్,శ్రీను,చర్ప వీరమోహన్ రావు,వెంకట్ రామ్ రెడ్డి నార్లాపురం ఊరటం ,కొత్తూరు, కన్నెపల్లి తదితర గ్రామాల రైతులు మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

### సెర్ప్ సీఈవో,ఐఏఎస్- పి.కాత్యాయని దేవి

గీసుగొండ జూలై 01 మేజర్ న్యూస్ (సూర్య): మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తూ ఆర్థికంగా ఎదగాలని,మహిళా సాధికారత సాధించాలని సెర్ప్ అడిషనల్ సీఈవో,ఐఏఎస్ పి.కాత్యాయని దేవి అన్నారు.మంగళవారం ఎలుకుర్తి గ్రామంలో స్వయం సహాయక సంఘాల గ్రామైక్య సంఘాల సభ్యులతో సెర్ప్ అడిషనల్ సీఈవో,ఐఏఎస్ పి.కాత్యాయని దేవి ముఖాముఖి నిర్వహించారు.ఈ సందర్భంగా శాఖ సంఘాల పనితీరు వారి ఆర్థిక నిర్వహణ





,గ్రామ సంఘాల పనితీరు అభివృద్ధిని అడిగి తెలుసుకుని అభినందించారు .అనంతరం మహిళలతో కలిసి ఆమె మొక్కలు నాటారు.కార్యక్రమంలో ఐబి డైరెక్ట్ నవీన్,సారు పిఎం రవీంద్రరావు,కరుణాకర్,వరంగల్ డిఆర్డిఓ కౌసల్యాదేవి,అడిషనల్ డి ఆర్ డి ఓ రేణుకాదేవి,డిపిఎం దయాకర్, ఎంపీడీవో శ్రీనివాస్,ఏపీఎం సుధాకర్,సురేష్ కుమార్,కార్యదర్శి నరేష్,సీసీ శోభ,ఓఎంఎస్,జెడ్ ఎస్ ఓబి,మండల సమైక్య ఓబి వెలుకుర్తి గ్రామంలో ఉన్న నాలుగు గ్రామ సంఘాల ఓబి,వివో ఏలు, సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో జిల్లాకు బంగారు పతకాలు

### బాక్సింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసి శ్రీనివాస్

భూపాలపల్లి టౌన్ జులై 01 మేజర్ న్యూస్ సూర్య: మహబూబ్ నగర్ లో నిర్వహించిన తెలంగాణ కిక్ బాక్సింగ్ రాష్ట్ర స్థాయి పోటీల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యార్థులు పాల్గొని పలు విభాగాల్లో పతకాలు సాధించినట్లు సీనియర్ మాస్టర్, కిక్ బాక్సింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసి శ్రీనివాస్ ( కరాటే ) మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాస్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మ్యూజికల్ క్రియేటివ్ ఫామ్ విభాగంలో టి హరిణి బంగారు పతకం, బి మగ్న నిర్వాన వెండి, టి దృతిపర్ణిక, ఎం విధ్వీన్, బి లవణ్ కుమార్, బి ఆరాధ్య లు రజిత పతకాలు సాధించారని తెలిపారు. క్రియేటివ్ వెపన్ విభాగంలో పి అవిక వెండి పతకం, టి హరిణి, కె కౌశిక్ మగ్న నిర్వాన రజిత పతకాలు, చిల్డ్రన్, ఎంగెస్ట్ కేటగిరి పాయింట్ ఫైటింగ్ విభాగంలో బి ఆరాధ్య వెండి పతకం, టి హరిణి రజిత పతకం, బి



మాగ్న నిర్వాన, కె హరిణి, టి దృతిపర్ణిక లు వెండి పతకాలు, ఎం విధ్విన్ బంగారు , కె కౌశిక్, ఎం విధిష దేవి రజిత పతకాలు, ఎస్ సంజన బంగారు పతకం సాధించారన్నారు. అదేవిధంగా లైట్ కాంటాక్ట్ ఫైటింగ్ విభాగంలో ఎం విధిష దేవి, ఎస్ సంజన, బి లవణ్ కుమార్ లు బంగారు పతకాలు, కె హరిణి రజిత పతకాలు, సీనియర్ మాస్టర్స్ విభాగంలో క్రియేటివ్ ఫామ్, క్రియేటివ్ వెపన్ విభాగాల్లో జి అశోక్ వెండి, రజిత పతకాలు సాధించినట్లు తెలిపారు. పతకాలు సాధించిన తమ విద్యార్థులను తెలంగాణ కిక్ బాక్సింగ్ అధ్యక్షులు రామాంజనేయులు, కార్యదర్శి మహిపాల్ లు ప్రత్యేకంగా అభినందించినట్లు ఈ సందర్భంగా మాస్టర్ శ్రీనివాస్ తెలిపారు.

# ఖబర్దార్ కాంగ్రెస్ చెంచల్లారా



## మాజీ మంత్రి ఎర్రబెల్లిని విమర్శించడం సిగ్గుచెటు

వర్ధన్నపేట జూలై 01 (మేజర్ న్యూస్ సూర్య) : రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావుపై వర్ధన్నపేట ఎమ్మెల్యే చేసిన వాఖ్యలు పూర్తిగా అవస్తవం అనుచితం అని ఎర్రబెల్లిపై విమర్శలు చేయడం సిగ్గు చేటని వర్ధన్న పేట స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జీ చింతల యాదగిరి, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, మాజీ ఎంపిపి అప్పారావు, జెడ్పిటిసి మార్గం బిక్షపతిలు అన్నారు. మంగళవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పోలీసు అధికారిగా అనేక స్థాయిలలో ఎర్రబెల్లి దయాకర్రావుపై ఆచారపిడి సహాయం పొందిన ఎమ్మెల్యే నాగరాజు తిన్న ఇంటి వాసలు లేక్క పెట్టే నీచపు బుద్ధి కలిగిన నాగరాజుది అని అలాంటి దయాకర్రావుపై విమర్శలు చేయడం విడ్డురంగా ఉందని అన్నారు. వర్ధన్నపేట, పాలకుర్తి నియోజకవర్గాలను అభివృద్ధి ఎన్టీఆర్, చంద్రబాబు, కేసిఆర్లాంటి గోప్ప వ్యక్తుల మన్నలు పోందిన చరిత్ర దయాకర్రావుది అన్నారు. దొరల పెత్తనం అని మాట్లాడే నాగరాజు చూట్టు ఉన్న దొరల సహాకారం లేనిది నియోజకవర్గంలో తిరగలేని పరిస్థితి నీధి అని విమర్శించారు. మీ ముఖ్యవ ంత్రే జనాలు నన్ను దొంగను చూసినట్లు చూస్తున్నరని స్వయంగా ఒప్పుకున్నాడని ఎద్దేవా చేశారు. ఇప్పటికైన ఎర్రబెల్లిని విమర్శించడం మానేసి నోరు, ఓళ్లు దగ్గరపెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. దయాకర్ రావును విమర్శించడం అంటే ఆకాశంపై ఉమ్మివేసినట్లనని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ గుజ్జ సంపత్రెడ్డి, గోపాల్రావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎల్లేందర్రెడ్డి, వేణుగోపాల్, పిట్టల రాజు, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.



## నేషనల్ స్టూడెంట్ పర్యావరణ్ కాంపిటీషన్ -2025 పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్

వరంగల్, జూలై 01, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ పోటీ (ఎన్.ఎస్.పి.సి) 2025 పోస్టర్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ మార్పుల ప్రభావాల నుంచి రక్షణ కోసం విద్యార్థుల్లో పర్యావరణ నైపుణ్యాలు, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చుకోవడం అత్యంత అవసరమని అన్నారు. మొక్కలు నాటడం, నీటి సంరక్షణ, వ్యర్థాల వేరు చేయడం వంటి పద్ధతులు ప్రతి విద్యార్థికి అలవాటవ్వాలిని పేర్కొన్నారు. పోటీని హరిత్ , ద వే ఆఫ్ లైఫ్ అనే నినాదం తో పర్యావరణ సంరక్షణ అనే ఉద్దేశంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తోందన్నారు. జూలై 1 నుండి ఆగస్టు 21 వరకు రిజిస్ట్రేషన్లు అందుబాటులో ఉంటాయని, కేంద్ర విద్యా, పర్యావరణ మంత్రిత్వ శాఖల సహకారంతో ఈ పోటీని నిర్వహిస్తున్నారనీ చెప్పారు. ఫలితాలు ఆగస్టు 30న విడుదల విడుదల చేస్తామన్నారు. పోటీ ఐదు విభాగాలలో 1వ నుండి 5వ తరగతి, 6వ నుండి 8వ తరగతి, 9వ నుండి 12వ తరగతి, డిగ్రీ, పీజీ, పరిశోధన విద్యార్థులు, ఇతరులు, సాధారణ పౌరులు పోటీలో పాల్గొనడానికి ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజు అవసరం లేదన్నారు. ఈకో మిత్ర జ్టిఇటు//ఛౌథౌరుఝజ్టీట్చరుఝ.ఛఇఇ/ఽటఇఛీ/ఽఅనే మొబైల్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయవచ్చని పేర్కొన్నారు. హిందీ, ఇంగ్లీష్ సహా అనేక భాషలలో క్విజ్ అందుబాటులో ఉంటుందని, మొక్క నాటుతున్న, నీరు సేవ్ చేస్తున్న లేదా వ్యర్థాలను వేరు చేస్తున్న మీ సెల్ఫీని అప్లోడ్ చేయడం తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రతి విద్యార్థికి పాల్గొన్నందుకు ఈ సర్టిఫికెట్ ఇవ్వబడుతుందని తెలిపారు. ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన విద్యా సంస్థలకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు పోటీలో పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జ్ఞానేశ్వర్, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి మద్యపానంకు యువత దూరంగా ఉండాలి

### తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షులు రవి పటేల్

మల్హర్, జూలై 01 మేజర్ న్యూస్ సూర్య : గంజాయి, మద్యపానం, ధూమపానానికి యువత, విద్యార్థులు దూరం గా ఉండాలని తీన్మార్ మల్లన్న టీం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కౌటం రవి పటేల్ అన్నారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల లోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలను సందర్శిం చారు. గతంలో మండలంలో పలు సంఘటనలు జరిగిన దృశ పిల్లలంతా జాగ్రత్తగా ఉండాలని విద్యపై మక్కువ పెంచుకోవాలని ప్రతిరోజు వ్యాయామం చేయాలని చెప్పారు. ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులతో అవగాహన సదస్సులు పెట్టాలని, మంచి విద్య పొందే విధంగా మధ్యాహ్న భోజనం పరిసరాల పరిశుభ్రత పాటించాలని రవి పటేల్ ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో తాడిచర్ల గ్రామ కమిటీ అధ్యక్షుడు మేనం సంతోష్, అనంతుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## గొర్రె,మేకల పెంపకం దారుల సంఘం జిల్లా మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

దామెర సూర్య(మేజర్ న్యూస్): గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం హనుమకొండ జిల్లా మూడో మహాసభలు జూలై నాలుగున కాజీపేట లోని పేరడైజ్ ఫంక్షన్లో జరిగే ఈ మహాసభలకు గొల్ల కురుమలు అధిక సంఖ్యాలో హాజరై జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య పిలుపునిచ్చారు. ఈరోజు జిల్లా మహాసభ పోస్టర్ ని దామెర యాదవ కమ్యూనిటీ హాల్లో ఆవిష్కరించారు. అనంతరం మండల అధ్యక్షులు మిరియాల రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో గొర్ల కాపర్లు ఎదుర్కొన్న సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం అని ఆయన అన్నారు ఆ సంఘం జిల్లా మూడవ మహాసభలు కాజీపేట పట్టణంలోని ప్యారడైస్ ఫంక్షన్ హాల్లో జరుగుతున్నాయి ఈ సభకు ముందు కాజీపేట రైల్వే స్టేషన్ నుండి ప్యారడైస్ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ జరుగుతుందని ఈ ర్యాలీకి సొసైటీ అధ్యక్షులు గొల్ల, కురుమలు అధిక సంఖ్యాలో హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు గొర్ల కాపర్లు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలను చర్చించి భవిష్యత్తులో ఆ సమస్యల పరిష్కారం కోసం ఈ మహాసభ కార్యక్రమాలను రూపొందిస్తుందని ఆయన అన్నారు ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా ప్రజా కవి, గాయకుడు వరంగల్ శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కిల్లె గోపాల్,ఉడుత రవీందర్,కుడా మాజీ చైర్మన్ సౌందర రాజన్, స్థానిక కార్పొరేటర్లు జక్కుల రవీందర్, మామిళ్ల రాజు,బొంగు అశోక్,జక్కుల శ్రీనివాస్ అఖిల భారత యాదవ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గిరబోయిన రాజన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు ఈ మహాసభకు గొల్ల కురుమలు అధిక సంఖ్యాలో హాజరు కావాలని కోరారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వంగ రవి సలహాదారులు పెంట రవి,మండల ఉపాధ్యక్షులు సత్యం, మెరుగు శివ,ఎల్ల రాజు,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జడ్పీటీసీ పుట్ట మధు ఆరోపణలు అర్థరహితం



కాటారం, జూలై 01, మేజర్ సూర్య న్యూస్: మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు దళితుల పట్ల చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి దళితులపై కపట ప్రేమ చూపిస్తున్నారని కాటారం మండల యూత్ కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశం లో పలువురు మాట్లాడుతు మంథని నియోజకవర్గంలో పుట్ట మధు తన ఉనికిని కోల్పోవడంతో హైదరాబాద్ కి వెళ్ళి ప్రెస్ మీట్ పెట్టాల్సివచ్చిందని పేర్కొన్నారు, మంథని ప్రాంతం లో జరిగిన హత్యలు రౌడీ రాజకీయం పుట్టమధు ఎమ్మెల్యేగా తన పార్టీ అధికారంలో ఉన్నప్పుడే జరగాయని, దళితులపై కపట ప్రేమ నటిస్తూ దళితులనే హతమార్చిన ఘనత పుట్ట మధుకే దక్కుతుందని ,తను దళితుల పక్షాన ఉన్నానంటూ ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని ఆరోపిం చారు, మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ దళిత నాయకుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తారని, వారికి ఏ సమస్య వచ్చిన క్షణంలో పరిష్కారా నికి కృషి చేస్తారని అన్నారు . మంథని అభివృద్ధి పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండి ఆ పనులు చేస్తున్న వ్యక్తి మంత్రి శ్రీధర్ బాబు అని తెలిపారు,ఇక్కడ మండల స్థాయిలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు కూడా పూర్తి అవగాహన లేకుండా తమ నాయకుడు ఏం మాట్లాడిన వత్తాసు పలుకుతూ వ్యక్తిగతంగా మంత్రి శ్రీధర్ బాబు పై అసత్య ఆరోపణలు , అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని మరోసారి పునరావృతం కాకుండా చూసుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీటూరి మహేష్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ ప్రధాన కార్యదర్శి కడారి విక్రమ్ , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పసుల మొగిలి,ఓడిపిలవంచ మాజీ సర్పంచ్ కోడి రవి కుమార్, బోడ నరేష్,మేడిపల్లి కిరణ్, బీరెల్లి మహేష్, గడవేని దేవేందర్ యాదవ్ బొడ్డు రాజశేఖర్,జాడి రాజేష్,మంత్రి నరేష్ గోనె మహేష్, సమ్మయ్య,సంపత్,గణేష్ తదితరులు పాల్గొన్నారు

# ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం



## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

కురవి,జులై 2, మేజర్ న్యూస్ (సూర్య): ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం పొందవచ్చని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్అన్నారు. మంగళవారం కురవి మండలం బలపాల గ్రామంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయిల్ పామ్ ప్లాంటేషన్ మెగా మేళా లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ముఖ్య అతిధి గా పాల్గొని ఆయిల్ పామ్ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న మాట్లాడుతూ బోర్ల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలని మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు, ప్రత్యామ్నాయ పంటల సాగు గడప గడపకు ఆయిల్ పామ్ సాగు ఒక ఎకరానికి పామాయిల్ గెలల దిగుబడి పది టన్నులు ఒక ఎకరానికి లక్షకు పైగా ఆదాయం నెలనెలా స్థిరమైన ఆదాయం ఆయిల్ పామ్ తోనే సాధ్యం అని అన్నారు.

మహబూబాబాద్ జిల్లాలో 8000 ఎకరాల పైగా పామాయిల్ సాగు అవుతుందని, 1350 ఎకరాలలో పామాయిల్ గెలలు దిగుబడి మొదలై ప్రతి రైతు ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం పొందుతున్నారన్నారు. ఈ సంవత్సరానికి గాను 4500 ఎకరాల లక్ష్యం తో ఇప్పటి వరకు 663 ఎకరాలలో మొక్కలు నాటడానికి రైతులు అనుమతి పొందినారన్నారు.ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగు చేసుకోవాలని, కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు బజ్జూరి పిచ్చి రెడ్డి, బజ్జూరి ఉమా, యం. రమేష్, హనుమంత రావు, చంద్రారెడ్డి, , సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ. శ్రీనివాస్, వ్యవసాయ అధికారి జి. నరసింహ రావు, ఉద్యాన అధికారి ఆర్. శాంతి ప్రియ, వ్యవసాయ విస్తరణ అధికారి లయ, టి. జి. ఆయిల్ ఫెడ్ క్షేత్ర సిబ్బంది నాగరాజు, జి. చంద్ర ప్రకాష్, కార్యాలయ సూపరింటెండెంట్ ఆర్. శ్రీనివాస రావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి హరి మరియు బిందు సేద్య ప్రతినిధి ఆగస్టిన్, కె. శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్స్ డే'



వర్ధన్నపేట జూలై 01 (మేజర్ న్యూస్ సూర్య) వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ నర్సింహస్వామి కేక్ ను కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్స్ డే పురస్కరించుకొని ఆసుపత్రిలో పని చేస్తున్న వైద్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సూపరిడెంట్ నరసింహస్వామి మాట్లాడుతూ జాతీయ వైద్యుల దినోత్సవం వైద్యులు, ఆరోగ్య సంరక్షణ కార్యకర్తల నిరంతర అంకితభావం, కఠోర శ్రమ మన ఆరోగ్యం, శ్రేయస్సును కాపాడటానికి వారు చూపిన తెగువకు కృతజ్ఞతలు చెప్పడానికి ఒక ముఖ్యమైన సందర్భం. ఇది ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను ఎలా మెరుగుపరచాలి, వ్యాధుల నివారణ ప్రయత్నాలను ఎలా బలోపేతం చేయాలి అనే విషయాలపై చర్చించడానికి కూడా ఒక అవకాశాన్ని అందిస్తుంది. ఈ రోజున, ఉచిత ఆరోగ్య శిబిరాలు, సదస్సులు, సెమినార్లు, అవార్డు ప్రదానోత్సవాలు వంటి కార్యక్రమాలు జరుగుతాయి. నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలని కోరారు. కరోనా సమయంలో వైద్యులు అందించిన సేవలను ఆయన కొనియాడారు. వైద్యుడు, రోగి మధ్య సంబంధం మెరుగుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు భరత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

## మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి



చెన్నారావుపేట, జూలై 1, మేజర్ న్యూస్ సూర్య: ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, సంక్షేమ పథకాలు అందించడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి అన్నారు.ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మండల పరిధిలోని జల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీని లబ్ధిదారుల కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత ప్రభుత్వం ఏ ఒక్కరికి కూడా ఇండ్లు మంజూరు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని అన్నారు. పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వర్యం చేసిన రేషన్ కార్డులను ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పంపిణీ చేసిందన్నారు. రేషన్ కార్డు ద్వారా పంపిణీ చేసే సన్న బియ్యం పేద కుటుంబాలు ఆధారపడి ఉన్నారని, గతంలో తీవ్ర అన్యాయం చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని పేర్కొన్నారు. కాంగ్రెస్ సర్కార్ రైతన్నలకు రైతు భరోసా ద్వారా రైతన్నల ఖాతాలో పెట్టుబడి సాయం జమ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బాధావత్ బాలు నాయక్, మాజీ సర్పంచ్ జరుపుల మరి బిక్షం,కాటా శ్రీనివాస్, ఇరుకుల శ్రీనివాస్, మెండె భద్రయ్య, రజనీకర్ రెడ్డి,జక్క రవి, మెండె విజేందర్, కస్తూరి వెంకటేశ్వర్లు, యాకంబ్రం, వీరన్న, కొర్ర మోతు, యాకుబ్ పాషా, గంగిడి భాస్కర్ రెడ్డి, రాదారపు కృష్ణ, జరుపుల స్వామి, దొడ్డ కుమారస్వామి మరియు తదితరులు పాల్గొన్నారు.



# మిషన్ భగీరథ పైపులను మరమ్మత్తులు చేయించిన మాజీ ఎంపీపీ సమ్మయ్య



కాటారం, జూలై 01, మేజర్ సూర్య న్యూస్: మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల సమీపంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజై నీరు వృధాగా పోతునడంతో ప్రజలు కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, చీమల రాజు దృష్టికి తీసుకుపోవడం తో వెంటనే స్పందించిన ఎంపీపీ సమ్మయ్య, చీమల రాజులు మరమ్మత్తులు చేయించారు. మిషన్ భగీరథ నీటి లీకేజీ సమస్యను వెంటనే పూర్తి చేయించడంతో మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, చీమల రాజు లను గ్రామప్రజలు అభినందించారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు భూపెల్లి రాజు, ఆత్మకూరి కుమార్ యాదవ్, బిర్లెల్లి మహేష్, డొంగిరి రవి తదితరులు పాల్గొన్నారు

# ఆల్ఫోర్స్ హస్కూల్లో ఘనంగా బోనాల జాతర




వర్ధన్నపేట జూలై 01 (మేజర్ న్యూస్ సూర్య) : బోనాల పండగా తెలంగాణ రాష్టానికి, మతసామరస్యానికి నాంది పలికేటువంటి విశిష్టమైన పండగా అని ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అదినేత, వివిఎన్ఆర్ ఫౌడేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ నరేందర్రెడ్డి అన్నారు. మంగళవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఆల్ఫోర్స్ సిబిఎస్ఈ హై స్కూల్లో ఘనంగా బోనాల ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యా రు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనందోత్సవాల మధ్య ఆషాడమాసం బోనాల పండుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజుల పాటు సంతోషంగా జరుపుకు 0టారని అన్నారు. ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు, విద్యార్థులు సుఖసంతోషాలతో చల్లంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కీర్తినగర్ లో చోరీ..

## తాళం వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేస్తున్న దొంగలు

గీసుగొండ జూలై 01 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని కీర్తినగర్ కాలనీలో తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది.ఈ ఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది.ఇందకు సంబంధించి వివరాలు గీసుగొండ సీఐ ఎ.మహేందర్ వెల్లడించారు. కీర్తి నగర్ కాలనీకి చెందిన కొత్త నాగిరెడ్డి అతని భార్య పద్మ జూన్ 27వ తేదీన కీర్తి నగర్ లోని వారి ఇంటికి తాళంవేసి షిరిడికి వెళ్ళారు.కాగా జూలై 1న ఉదయం 6:30 గంటలకు నాగిరెడ్డి ఇంటి ప్రక్కన ఉన్న కంకాల బీరయ్య అనే వ్యక్తి నాగిరెడ్డికి ఫోన్ చేసి మీ ఇంటి తాళం పగలగొట్టి తలుపులు తీసి ఉన్నాయి అని చెప్పగా, అతను షిరిడీ నుండి వారి యొక్క కూతురు రాజీడి పూజితకు తెలుపగా వారు వచ్చి కీర్తినగర్ లోని ఇంటిలోనికి వెళ్లి చూడగా బీరువాలో పెట్టి ఉన్న రెండు బంగారు ఉంగరాలు,ఒక జత చెవి కమ్మలు,రెండు వెండి దీపాలు,వెండి ప్లేటు,వెండి కుంకుమ భరణి మొత్తం వాటి విలువ సుమారు రూ.70వేలు ఉంటుందని నాగిరెడ్డి కూతురు రాజిడి పూజిత దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## పేద ప్రజల భూములను కాపాడాలి



చిట్యాల, జులై 1 మేజర్ న్యూస్: పేద ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన భూములను కాపాడాలని విముక్తి చిరుతల పార్టీ నాయకులు అంబాల అనిల్ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ ఇమామ్ బాబా షేక్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని చల్లగరిగ గ్రామానికి 308 గల సర్వే నెంబర్ కు సంబంధించిన ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు. ప్రభుత్వం అణగారిన వర్గాల ప్రజలకు పేదలకు ఇచ్చిన భూములను చల్లగరిగ గ్రామానికి చెందిన కొంత మంది ఆ భూములపై ఎలాంటి హక్కు లేకున్నా ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. విచారణ జరిపించ చర్యలు తీసుకుని క్రిమినల్ కేసులు ప్రభుత్వ భూముల విషయం విన్న ఎమ్మార్వో వెంటనే స్పందించారు తక్షణమే విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిరిపల్లి రమేష్, కొల్లూరి అశోక్, నోముల శివశంకర్, సిరిపెల్లి తిరుపతి, సిరిపెల్లి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## భూ సేకరణ కొరకు గ్రామసభ



కాటారం, జూలై 01, మేజర్ సూర్య న్యూస్: చిన్న కాలేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఊర చెరువు విస్తీర్ణం కోసం భూసేకరణ చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ, సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్ ఆదేశాల మేరకు కాటారం తహసిల్దార్ నాగరాజు అధికారుల బృందంతో కలిసి గుమ్మాలపల్లి గ్రామంలో 6 ఎకరాల 03 గుంటల భూమి సేకరణ చేయుటకు గ్రామసభను నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నోటిఫికేషన్ చదివి వినిపించడంతోపాటు ప్రాజెక్టు ద్వారా ప్రభావిత రైతుల నుండి అభ్యంతరాలు స్వీకరించారు. సంబంధిత అధికారులకు రైతుల అభ్యంతరాలను పరిశీలించి పరిష్కార చర్యలు తీసుకున్న విధంగా సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రామ్మోహన్ గౌడ్, ఆర్ ఐ వెంకన్న, ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు

## అబద్దాలతో ప్రజలను వంచిస్తున్న

# కాంగ్రెస్ నాయకులు



## ఆరోపించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

మల్హర్, జూలై 01 మేజర్ న్యూస్ సూర్య : అబద్దాలతో కాంగ్రెస్ నాయకులు ప్రజలను వంచిస్తున్నారని బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రమైన తాడిచర్ల లో విలేకరుల సమావేశం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ సోమవారం విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడినటువంటి కాంగ్రెస్ నాయకులు అబద్ధాలతో ప్రజలను నట్టేట ముంచేటట్టు మాట్లాడారని విమర్శించారు. మా నాయకుడు పుట్ట మధుకర్ గతంలో తాడిచెర్ల నుండి భూపాలపల్లి వరకు రోడ్డును 2023 వ సంవత్సరంలో జీవో తో పాటు రోడ్డు ఎస్టిమేషన్ 33 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని, రోడ్డు నిర్మాణంతో పాటు ఫారెస్టులు కూడా క్లియరెన్స్ అయిందని ఫారెస్ట్ వారికి చెల్లించే డబ్బులు సుమారు నాలుగు కోట్ల 70 లక్షల రూపాయలు కట్టవలసి ఉన్న సందర్భంలోనే ఎన్నికలు వచ్చినందున జాప్యం అయిందని కానీ మీరు అధికారంలోకి వచ్చి 18 నెలలైనా కూడా ఎందుకు ఆ రోడ్డు స్థానిక ప్రజలకు కల్పించడం లేదని నిలదీశారు. ఐదు పర్యాయాలు ఎమ్మెల్యే చేసి ప్రస్తుతం మంత్రిగా ఉన్న కూడా ఎందుకు చేయడం లేదో మీ నాయకుడిని ప్రశ్నించడం లేదా అని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రెండు పంటల రైతు భరోసా డబ్బులు ఎగ్గొట్టడం పై స్థానిక ఎన్నికలలో మీకు సన్మానం చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. 420 హామీలలో ఉన్న తులం బంగారం ఎక్కడో ఎప్పుడు ఇస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.తాడిచర్ల ఓసిపి డేంజర్ జోన్ ప్రజల నోట్లో మట్టి కొడుతున్నారని డేంజర్ జోన్ లో ఉన్న నిర్వాసితులు అన్ని గమనిస్తున్నారని ముఖ్యమంత్రి తర్వాత ముఖ్యమంత్రి అని చెప్పుకుంటున్నారు తాడిచర్ల ప్రజలకు న్యాయం చేకూర్చే ఒక్క పనైనా చేసి చూపించారా అని అన్నారు. ఎమ్మార్ కంపెనీ లో పైసలు వసూలు చేసి ఉద్యోగాలు ఎవరు పెట్టించారో తెలియపర్చాలని ఆధారాలు లేకుండా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి,యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, నాయకులు చెప్యాల రామారావు, ఎండి తాజొద్దీన్, వాల యాదగిరి రావు, గ్రామ శాఖ అధ్యక్షులు అన్నమనేని మధుసుధన్ రావు, గుమ్మడి రవీందర్,బూడిద మల్లేష్, సిద్దుల ఓదెలు, మల్క ప్రసాద్ రావు, సాంబయ్య, రామిడి గట్టయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బెల్లయ్య నాయక్ జన్మదిన వేడుకలు

మల్హర్, జూలై 01 మేజర్ న్యూస్ సూర్య :కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పోరిక సమ్మయ్య ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని కొయ్యూరు చౌరస్థలో ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ జన్మదిన వేడుకలను ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లాకావత్ సవేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లాకావత్ తిరుపతి, నరేష్, రవి, స్వామి, ఉమేష్, పున్నం, రాహుల్, దేవేందర్, కిషన్, బీసీ సంఘం నాయకులు సమ్మయ్య, శ్రీనివాస్,వినయ్, గౌస్, రాజేందర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి కేంద్రాలలో

# సమయ పాలన పాటించాలి



చిట్యాల, జులై 1 మేజర్ న్యూస్: అంగన్ వాడి కేంద్రాలలో సమయ పాలన పాటించాలని ఐసిడిఎస్ సూపర్ పైజర్ జయప్రద అన్నారు. మంగళవారం మండలంలోని నైన్ పాక అంగన్ వాడీ కేంద్రంలో సెక్టార్ సమావేశము నిర్వహించారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లల నమోదు హాజరు శాతం పెంచుకోవాలని ప్రతి నెల పిల్లల బరువులు, ఎత్తులు తీసి పిల్లల్ని గుర్తించి ఆరోగ్య పరీక్షలు చేయించాలని సూచించారు. 14 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపు కిషోరా బాలికల బరువు ఎత్తు చూసి పల్లి పట్టీలు ఇవ్వాలన్నారు. ఆషాడ మాసము టీచర్లతో కలిసి అమ్మ వారికి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 21 మంది అంగన్ వాడి టీచర్లు పాల్గొన్నారు.

# కేసముద్రం మండలంలో ప్రభుత్వ అనుమతి పొందిన ప్రైవేటు పాఠశాలలు ఇవే..



**అనుమతి లేని పాఠశాల పేరు పెట్టి నడిపిస్తే చర్యలు తప్పవు.. మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి...**

కేసముద్రం,జూలై 1: కేసముద్రం మండలం 1)ఉప్పరపల్లి గ్రామంలో లాల్ బహదూర్ విద్యాలయం ఒకటి నుంచి ఏడవ తరగతి వరకు,2) కేసముద్రం స్టేషన్ లో సమత మోడ్రన్ హైస్కూల్ ఒకటి నుంచి పదవ తరగతి వరకు,3) శ్రీ వివేకానంద విద్యాలయం ఒకటి నుండి పదవ తరగతి వరకు,4) లేపాక్షి విద్యాలయం ఒకటి నుండి పదవ తరగతి వరకు,5)అమీనాపురంలో కృషి విద్యానికేతన్ ఒకటి నుండి పదవ తరగతి వరకు,6) లిటిల్ సిటిజన్ పాఠశాల నర్సరీ నుండి ఏడవ తరగతి వరకు,7) కేసముద్రం విలేజ్ లో శ్రీ వివేకవర్ధిని విద్యాలయ ము నర్సరీ నుండి పదవ తరగతి వరకు 8) ధన్న సరిలో సెయింట్ జాన్స్ హైస్కూల్ నర్సరీ నుండి పదవ తరగతి వరకు9) చెరువు ముందు తండాలో సాక్రెడ్ హార్ట్ స్కూల్ నర్సరీ నుండి పది వరకు 10) పెనుగొండ రామకృష్ణ విద్యాలయం నర్సరీ నుండి ఏడవ తరగతి వరకు మాత్రమే ప్రభుత్వ అనుమతి కలిగి ఉన్నాయని మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి తెలిపారు. మంగళవారం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ.. ప్రయివేట్ పాఠశాలల్లో అనుమతి లేని తరగతులను నిర్వహించకూడదని,ఒక సెక్షన్ కు 40 మంది కంటే ఎక్కువ విద్యార్థులు ఉండకూడదని,అనుమతి లేని పాఠశాల పేరు పెట్టుకొని నడిపించ కూడదని,పాఠశాల ఆవరణలో పాఠ్య పుస్తకాలు గాని నోటు పుస్తకాలు గాని అమ్మకూడదని,పాఠశాల పేరుతో వేరే ప్రాంతంలో పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు అమ్మడం చేయరాదని,తరగతి వారిగా ఫీజుల వివరాలను నోటీస్ బోర్డ్ పై అంటించవలెనని, తరగతి వారీగా విద్యార్థుల సంఖ్యను నోటీస్ బోర్డ్ పై అంటించవలెనని,ఏదైనా పాఠశాలలో విద్యార్థులను తరలించడానికి వాహనాన్ని ఉపయోగించి నట్లయితే ఫిట్ నెస్ కలిగిన వాహనాన్ని, అర్హత కలిగిన, సుశిక్షితులైన డ్రైవర్ చేత మాత్రమే వాహనాన్ని నడిపించాలని తెలిపారు.పైన తెలిపిన సూచనలను అన్ని ప్రయివేట్ పాఠశాలల యాజ మాన్యాలు తప్పనిసరిగా పాటించవలెనని లేనిచో తగు చర్యలు తీసుకో బడునని మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి తెలిపారు.

# తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలి




జనగామ జిల్లా ప్రతినిధి జులై 01(సూర్య):-సిపిఎం జనగామ పట్టణ కమిటీ సమావేశం ఎండి అజారుద్దీన్ అధ్యక్షతన గిర్నిగడ్డ ఏరియాలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎండి అబ్బాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిపిఎం జనగాం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రజా సమస్యలు పట్టణాల్లో పేరుకుపోయినాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకవర్గం లేకపోవడంతో-మున్సిపల్ కార్యాల చుట్టూ ప్రజలు తిరుగుతూ ఉన్నారు. స్పెషల్ అధికారులు సరిగ్గా పనిచేయకపోవడంతో పట్టణాలలో సమస్యలు పరిష్కారం కావడంలేదని అన్నారు. రిజర్వేషన్ల పేరుతో కాలయాపన చేస్తూ ప్రజా సమస్యలు గాలికి వదిలేసి కాలం గడుపుతున్నారు పట్టణాలలో పారిశుద్ధ్య సమస్యలు డ్రైనేజీ వీధిలైట్లు కోతులు కుక్కలు పందులు దోమలు దుమ్ము ధూళి వీధి దీపాలు వివిధ సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు ముఖ్యంగా ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు అన్ని రకాల కొత్త పెన్షన్లు రాకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు పట్టణ ప్రాంతాలలో పనులు దొరకక ధరలు పెరిగి విద్య వైద్యం అందగా ఇబ్బందులు పడుతున్నారు కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మున్సిపల్ ఎన్నికలు నిర్వహించి పట్టణ ప్రగతికి తోడ్పడాలని అన్నారు. జనగామ పట్టణంలో కూడా పేరుకపోయిన ప్రజాసమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపాడుదామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జోగు ప్రకాష్ సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి. బూడిద గోపి బాల్నే వెంకట మల్లయ్య. కళ్యాణం లింగం పల్లెర్ల లలిత పాముకుంట్ల చందు బొట్ల శ్రావణ్ పాము శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక శాఖ సలహాదారులుగా దరువు అంజన్న





**జనగామ కవులు కళాకారుల హర్షం**

జనగామ జిల్లా ప్రతినిధి జూలై 01(సూర్య):-తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సలహా సభ్యులుగా ఉస్మానియా ఉద్యమ కెరటం, గాయకులు దరువు అంజన్నను,జనగామ జిల్లా కళాకారులు ఒగ్గ రవిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల జనగామ జిల్లా కవులు కళాకారుల ఐక్యవేదిక హర్షం వ్యక్తం చేసింది.మలిదశ తెలంగాణ ఉద్యమంలో గాయకుడిగా అనేక వేదికలపై పాటలు పాడి ప్రజల్ని ఉద్యమం వైపు మల్లించిన గొప్ప కళాకారుడు దరువు అంజన్న అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సేవలను గుర్తించి సాంస్కృతిక శాఖలో సలహాదారులుగా నియమించడం అంజన్నను సముచితంగా గౌరవించడమే అని అన్నారు. అలాగే జనగామ ప్రాంతానికి చెందిన ఒగ్గు రవి సలహాదారుగా నియమించడం పట్ల కూడా హర్షం వ్యక్తం చేశారు. ఇరువురికి హర్షం వ్యక్తం చేసిన వారిలో జి.వై.గిరి ఫౌండేషన్ జి.కృష్ణ,అభినందన కల్చరల్ సొసైటీ అయిలా సోమనర్సింహచారి, కవి హృదయం సాహిత్య వేదిక పెట్లోజు సోమేశ్వరాచారి,శ్రీశ్రీ కళావేదిక లగిశెట్టి ప్రభాకర్,జె ఎస్ కె మ్యూజికల్ రికార్డింగ్ స్టూడియో చిలుమోజు సాయికిరణ్, గౌడ రచయితల సంఘం గడ్డం మనోజ్ కుమార్, వర్కింగ్ కమిటీ సభ్యులు పొట్టబత్తిని భాస్కర్, డాక్టర్ వేముల సదానందం, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, రంగరాజు ప్రసాద్,తెలంగాణ కళాకారుల వేదిక గొలుసుల ఎల్లయ్య, కడారి శ్రీను, అంబాల శ్రీనివాస్ గౌడ్, కవయిత్రులు కొక్కొండ జగదీశ్వరి, బుదారపు లావణ్య, కొట్టె శ్రీలత, మచ్చ రేష్మ, దిగోజు శ్రీలక్ష్మి తదితరులు ఉన్నారు.

ఏనుమాముల, జూన్ 30, నగరంలోని 14 వ డివిజన్ ఏనుమాముల మునలమ్మ కుంట ఫేస్ వన్ గ్రామంలో మైసమ్మ తల్లి గుడి స్లాప్ ప్రారంభోత్సవ సందర్భంగా మునలమ్మ కుంట ఫేస్ వన్ డెవలప్ కమిటీ అధ్యక్షుడు కా శెట్టి కమలాకర్ పిలుపు మేరకు సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ అడువ మహేష్ వెళ్లి సందర్శించారు. ఈ సందర్భంగా వారికి డెవలప్ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పులి చేరి రాధాకృష్ణ, సుందరయ్య నగర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు త్రికోవెల శీను కాలనీలో ఇంకా అభివృద్ధి పనులు ఎక్కువ చేయాలని అన్నారు. డెవలప్మెంట్ ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు సహాయ కార్యదర్శులు కోశాధికారి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

## కార్మికుని కుటుంబానికి మార్కెట్ నుండి ఆర్థిక చేయూత..



కేసముద్రం,జూలై 1: కేసముద్రం మండలం వీరాంజనేయ ట్రేడింగ్ కంపెనీలో, కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో హమాలీగా పనిచేస్తున్న కమటం శ్రీనివాస్ ఇటీవల మృతి చెందగా అతని ఆత్మ శాంతి కొరకు మార్కెట్ ను ఒక్కరోజు బంద్ చేయాలని కోరగా వ్యవసాయ మార్కెట్ ను బంద్ చేయకుండా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఆదేశాల మేరకు మార్కెట్ అధికారులు మంగళవారం మృతుడు శ్రీనివాస్ కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అట్టి డబ్బులను మృతుని కుటుంబానికి ఏఐసీటీయు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న ఆధ్వర్యంలో అందజేశా రు. ఈ సందర్భంగా కంచ వెంకన్న మాట్లాడుతూ.. అకాల మృతి చెందిన హమాలి కుటుంబానికి ఆర్థిక రూపేన వ్యవసాయ మార్కెట్ కమిటీ నుండి సహకారం అందించినం దుకు మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తోపాటు పాలకమండలి మార్కెట్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసిటీయు అనుబంధం హమాలి అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు వేల్పుల వెంకన్న,నేరడ వీరస్వామి, సముద్రాల మల్లయ్య, దారావత్ వీరన్న, జి రాజు, బాలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అవగాహన పరీక్షలు"



జనగామ జిల్లా. ప్రతినిధి జులై 01 (సూర్య):- జనగామ జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో హిందూ సంస్థల ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశానికి ప్రముఖ ఆధ్యాత్మిక వక్త , గో సేవ విభాగం తెలంగాణ ప్రాంత ప్రశిక్షణ ప్రముఖ్ డాక్టర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. భవిష్యత్ తరాలైన యువ విద్యార్థిని విద్యార్థులకు ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ, వ్యవసాయం, పశు సంరక్షణ, పోషణలపై అవగాహన కల్పిస్తూ స్వచ్ఛమైన వాతావరణం, నాణ్యమైన జీవన ప్రమాణాలతో భవిష్యత్తు వైపు అడుగులు వేసేందుకు మార్గనిర్దేశన చేసేందుకు వచ్చే సెప్టెంబర్ నెలలో పర్యావరణ పరిరక్షణ అవగాహన పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలలో యావత్ విద్యార్థిని విద్యార్థులందరూ పాల్గొనాలని, పాఠశాలలు, కళాశాలల వారీగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ఆపై నగర స్థాయి, రాష్ట్ర స్థాయి వరకు విశేష గుర్తింపు, బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి మోహనకృష్ణ భార్గవ, సహ కార్యదర్శి చిలువేరు హర్షవర్ధన్, గో సేవ జనగామ దమ్మన్న మాధవరెడ్డి, ముక్క స్వామి, చిక్కుడు నగేష్, సత్యం, అంచూరి రమేష్, యెలసాని కృష్ణమూర్తి, రాంబాబు, భజరంగ్ దల్ నగర కన్వీనర్ యామంకి రాకేష్ తదితరులు పాల్గొన్నారు..

# మరణించిన కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి....




## కెమికల్ ఫ్యాక్టరీని సీజ్ చేయాలి....

## కామ్రేడ్ హలవత్ లింగన్న, కామ్రేడ్ పర్వత కోటేష్

మహబూబాబాద్ జులై 01మేజర్ న్యూస్ (సూర్య)సంగారెడ్డి జిల్లా పాశ మైలారం లో భవనం కూలి 37 మంది కార్మికులు మరణించారు, మరి కొంత మంది కార్మికులు క్షత గాత్రులైయ్యారు. దీనికి ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రధాన కారణంగా భావించాలని అ ఫ్యాక్టరీ యాజమాన్యం పై,అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు)రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వివేకానంద సెంటర్ లో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు కామ్రేడ్ హలవత్ లింగన్న, జిల్లా అధ్యక్షులు పర్వత కోటేష్ లు మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలోని సీగా సి కెమికల్ ఫ్యాక్టరీ లో కార్మికుల మరణానికి ప్రధాన కారణం ఆ ఫ్యాక్టరీ పై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, తగిన జాగ్రత్తలు తీసుకోక పోవడమేనని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి మరణించిన కుటుంబాలకు కోటి రూపాయల ఎక్స్ గ్రేషియాతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సౌకర్యం కల్పించి, ఆర్థికంగా ఆదుకోవాలని ప్రమాదానికి కారణమైన సిగా సి కెమికల్ ఫ్యాక్టరీ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి జబ్బర్, కోశాధికారి తెలబోయిన లక్ష్మయ్య, జిల్లా నాయకులు తెల బోయిన కృష్ణ, సురేష్,లింగన్న, జయశంకర్, వేణుగోపాల్, వెంకటేశ్వర్లు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# పి డి ఎస్ యు ఆధ్వర్యంలో కళాశాలల 72 గంటల బంద్ ను విజయవంతం చేయండి...



## పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి....

## పి.డి.ఎస్.యు డిమాండ్

మహబూబాబాద్ జులై 01 మేజర్ న్యూస్ (సూర్య) మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో పి డి ఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెండింగ్ స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని జూలై 2,3,4 తేదీలలో డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ కళాశాల బంద్ ను విజయవంతం చేయాలని ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు, పి డి ఎస్ యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోడ పోస్టర్లను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బోనగిరి మధు జిల్లా అధ్యక్షులు మాదారపు నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 7200 కోట్ల స్కాలర్షిప్ ఫీజు ఎంబర్స్మెంట్ ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఫీజు రియంబర్స్మెంట్ రాక పేద విద్యార్థులు విద్యకు దూరమైతున్నారని, డిగ్రీ, పీజీ చదువుకున్న విద్యార్థులు పై తరగతికి వెళ్లాలంటే ప్రభుత్వ యజమాన్యం, ప్రైవేటు యజమాన్యం విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఫీజు మొత్తం కట్టించుకుని ఇస్తున్నారని, ఫీజు కట్టలేని పేద విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని రాను రాను ప్రభుత్వాలు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేయాలని చూస్తున్నాయని అందులో భాగంగానే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు యూనివర్సిటీలను, ప్రభుత్వ విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించే విధంగా పాలన కొనసాగిస్తున్నాయని, పేద విద్యార్థులకు విద్యను దూరం చేయాలని లక్ష్యంతో పాలకవర్గాలు స్కాలర్షిప్ ఫీజు రీ నెంబర్స్మెంట్ విడుదల చేయడం లేదని తక్షణమే స్కాలర్షిప్ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమాలను చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యులు డోలి సత్యనారాయణ, బిక్కి వెంకటేశ్వర్లు,పుల్లారావు, లక్పతి, మల్లేష్, రవీందర్రాయి, పిడిఎస్యు జిల్లా కోశాధికారి మహేష్, జిల్లా నాయకులు అల్తాఫ్,దిలీప్,తదితరులు పాల్గొన్నారు.

## 3వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి. జీ యమ్ పీ యస్ పోస్టర్ ఆవిష్కరించిన గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షులు మిర్యాల కుమార్



ఆత్మకూరు జూలై 01 ,మేజర్ న్యూస్ (సూర్య):ఆత్మకూరు మండల కేంద్రంలో గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జి ఎం పి ఎస్ మహా సభ పోస్టర్ ఆవిష్కరించిన మిర్యాల కుమార్ జులై 4న మూడవ జిల్లా మహా సభను విజయవంతం చేయాలని అలాగే గొర్రెల మేకల పెంపకదారులందరికీ గత ప్రభుత్వం గొర్రెలను పంపిణీ చేస్తానని ప్రకటించి కొంతమందికి మాత్రమే ఇచ్చి మరి కొంత మందికి డిపాజిట్లు కట్టించుకుని గొర్రెల పంపిణీ చేయకుండా మోసం చేసింది అని మిర్యాల కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో జి ఎం పి ఎస్ గౌరవ అధ్యక్షులు కాడబోయిన రమేష్, మరియు మంత్రి రవి ,కాడబోయిన రవి ,ప్రధాన కార్యదర్శి చిట్టే లింగయ్య ,కమిటీ సభ్యులు కాడబోయిన జగన్ తోగరు తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## మాల జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులుగా అనపర్తి వీరన్న నియామకం



దంతాలపల్లి జులై 01 (సూర్య న్యూస్)తెలంగాణ మాల జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన జిల్లా ఉపాధ్యక్షులుగా అనపర్తి వీరన్న ను ఎంపిక చేయడం జరిగింది. ఈ ఎన్నిక మాలమహానాడు రాష్ట్ర , జిల్లా నాయకత్వం, జర్నలిస్ట్ మాల అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యుల సమక్షంలో జరిగిందని అన్నారు. ఈ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ సందర్భంగా నూతన జిల్లా ఉపాధ్యాక్షులు అనపర్తి వీరన్న మాట్లాడుతూ ఈ పదవిని బాధ్యతగా స్వీకరించి మాల జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపును తుచా తప్పకుండ పాటిస్తూ జర్నలిస్ట్ ల హక్కులకై పోరాటం చేస్తానని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నుండి జర్నలిస్ట్ లకు వచ్చే సంక్షేమ పథకాలను నా తోటి జర్నలిస్ట్ లకు చేరేలాగా నావంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాలమహానాడు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిట్టీమల్ల మహేష్, మాల జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చంద శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి బేతమళ్ళ సహదేవ, గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్,కమిటీ సభ్యులు, జాతీయ మాల మహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ లో ఘనంగా డాక్టర్స్ డే



భీమదేవరపల్లి, జులై 01(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో మంగళవారం డాక్టర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముల్కనూర్ గ్రామంలో వైద్య వృత్తిలో విశేష సేవలందిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రదీప్ రెడ్డి, ప్రైవేటు వైద్యులు సుధాకర్, స్వామి రావు లను శాలువాతో ఘనంగా సత్కరించారు. డాక్టర్లను ప్రజలు ప్రత్యక్ష దైవాలుగా భావిస్తారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వైద్య వృత్తిని అంకిత భావంతో నిర్వహించాల్సిన అవసరం ఉందని డా. సుధాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు బొజ్జపూరి మురళి, సభ్యులు మామిడాల రవీందర్, సుద్దాల జవహర్, సుద్దాల వన రాజు, యాదగిరి, తౌటం రాజేష్, ఉడుత శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కారు, బైక్ ఢీకొని ఒకరి మృతి



భీమదేవరపల్లి, జూలై 01(మేజర్ న్యూస్ సూర్య):కారు, బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలోని కొత్తకొండ గ్రామ సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. మండలంలోని సాయినగర్ గ్రామానికి చెందిన ఆళ్ల శ్రీహరి (28), కొత్తపల్లి గ్రామానికి చెందిన మంచినీళ్ల వెంకటేష్ అనే ఇద్దరు యువకులు పని నిమిత్తం వేలేరు మండలంలోని పీసర గ్రామానికి వెళ్లి తిరిగి వస్తున్నారు. కొత్తకొండలోని సబ్ స్టేషన్ పరిధిలోకి రాగానే ఎదురుగా వస్తున్న కారు ను అతివేగంగా ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఆళ్ల శ్రీహరి అక్కడికక్కడే మృతి చెందగా, మంచినీళ్ల వెంకటేష్ కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 కు సమాచారం అందించగా వెంకటేష్ ను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని ఎస్ఐ సాయిబాబు పరిశీలించి, శ్రీహరి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు తెలిపారు.

## ఆంజనేయ స్వామి కిరీటాన్ని దొంగిలించిన గుర్తుతెలియని దుండగులు





నెల్లికుదురుజూలై1మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని హేమ్లతండా గ్రామపంచాయతీలోని నూతనంగా నిర్మింపబడ్డ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో సోమవారం రాత్రిఆలయంలోనిస్వామి వారి వెండి కిరీటాన్ని అపహరించారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం స్వామివారికిరీటం 750 గ్రాములు ఉంటుందని,మంగళవారం ఉదయం స్వామివారికి పూజ చేసే నిమిత్తం గ్రామస్తులువచ్చి చూసేసరికి కిరీటం కనిపించలేదనితెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఎస్సై రమేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వైద్యుడు భగవంతుడి ప్రతిరూపం.

### వాసవి క్లబ్స్ ఐ పి సి చకిలం రాజేశ్వర్ రావు.



హసన్ పర్తి, జూలై 1, మేజర్ న్యూస్, (సూర్య) వైద్యుడు భగవంతుడి ప్రతిరూపమని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో వైద్యుల పాత్ర ముఖ్యమని, తల్లిదండ్రులు మనకు జన్మనిస్తే ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగికి వైద్యుడు పునర్జన్మ నిస్తాడని, గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే రోగులకు స్థానిక వైద్యులు అతి తక్కువ ఫీజుతో వైద్యసేవలు అందిం చడం అభినందనీయమని, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ చకిలం రాజేశ్వర్ రావు అన్నారు. మంగళ వారం డాక్టర్స్ డే ను పురస్కరించుకొని వాసవి క్లబ్ హసన్ పర్తి అధ్వర్యంలో స్థానిక లక్ష్మి ఫంక్షన్ హాల్లో స్థానిక వైద్యులు డాక్టర్ సోమశేఖర్, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ అజిత్, డాక్టర్ శేఖర్, డాక్టర్ రమణాచారి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి చిదర పురవర్ధన్, కోశాధికారి నాగమల్ల మాధవశంకర్, జిల్లా జాయింట్ సెక్రెటరి అప్పని శంకర్, మాజీ అధ్యక్షులు వెలగందుల భీష్మనాథం, మంచెన శ్యాంసుందర్, అనుగం సతీష్, నాగమల్ల రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంజాయ్మెంట్ సర్వే ప్రకారం పట్టాదారు పాసుపుస్తకాలు అందజేయాలి...

### నారాయణపురంలో బాధిత రైతుల రిలే నిరాహార దీక్ష...



కేసముద్రం, జూలై 1: ఎంజాయ్మెంట్ సర్వే ప్రకారం తమకు పట్టాదారు పాసు పుస్తకాలు అంద జేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన పలువురు బాధిత రైతులు మంగళవారం గ్రామంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు బాధిత రైతులు మాట్లాడుతూ...తమ గ్రామంలో 60 ఏళ్లుగా తాము సాగు చేసుకుంటున్న పట్టా భూములను 2017లో ప్రభుత్వం చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళనలో 1827 ఎకరాల భూమిని అటవీ భూములుగాపేర్కొంటూ మా పట్టాలను రద్దు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. 1959 సంవత్సరంలోని 2384 జీవో నెంబరు ప్రకారం నారాయణపురంగ్రామంలోని భూములను 2021, ఫిబ్రవరిలో రెవెన్యూ పట్టా భూములుగా తేలిందని, అప్పటి ముఖ్యమంత్రికేసీఆర్ ఆదేశాలతో జూన్, 2021లో ఎంజాయిమెంట్ సర్వే చేసి 1827 ఎకరాల్లో 1633 ఎకరాలు సాగుభూమిగా తేల్చి ఇందులో 633 ఎకరాలకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చారని తెలిపారు. 2022లో ధరణిలో రైతు పేరు 'అడవి', తండ్రి పేరు 'అడవి' అని నమోదు చేశారని,దీంతో సచివాలయ ముట్టడితో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవతో జీవో నెంబరు 94ను జారీ చేసి రైతు పేరు, తండ్రి పేరు అడవి'ని తొలగించా రని తెలిపారు.భూభారతి చట్టం అమలు సందర్భం గా అసెంబ్లీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నారాయ ణపురం గ్రామ సమస్యను ప్రస్తావించారని,ఈ మేరకు ఆరు నెలల క్రితం రెవెన్యూ, సర్వే అధికారులు బృందాలుగా గ్రామంలో తిరిగి క్షేత్రస్థాయిలో ప్రతీ రైతు వివరాలను నమోదు చేశారని,మిగిలిన 1000 ఎకరాల్లో 600 మంది రైతుల భూములను ఎంజాయ్మెంట్ సర్వే నిర్వహించి ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ సీసీఎస్ఏ,జిల్లా కలెక్టర్ పట్టాదారు పాసుపుస్తకా లు జారీ చేయడంలేదని ఆరోపించారు.దీనివల్ల 2017 నుంచి ఎనిమిదేళ్లు గా గ్రామంలోని 600 మంది రైతులు పంట రుణాలు,రుణమాఫీ, రైతుబంధు, రైతుబీమా తదితర ప్రభుత్వ పథకాలు అందకుండా రూ.15కోట్ల విలువైనపథకాలను నష్ట పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సంబంధింత అధికారులు స్పందించి ఎంజాయ్మెంట్ సర్వే నివేదిక ప్రకారం పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ లక్ష్మి పతి, చందు,నర్సింహ రెడ్డి,అమరేందర్ రెడ్డి, చుక్కారెడ్డి, వెంకట్ రెడ్డి, భీమా,సురేందర్, దేవా, వీరన్న, శంకర్, హేమ్లా,రమేష్, సంపత్ రెడ్డి,రవీందర్ రెడ్డి, కేశవ రెడ్డి, రత్మమా చారి,శ్రీను, లాలు,వెంకన్న, దిలీప్ రెడ్డి, పద్మ, అనిత, రాధ,రఘునమ్మ, సరోజన,వసంత,రజిత, సుజాత,స్వప్న, సులోచన,సోమనర్సమ్మ, సాలమ్మ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జులై 9 సమ్మెను జయప్రదం చేయండి




### -సిఐటియు మండల కార్యదర్శి పుల్ల అశోక్.

హసన్పర్తి, జులై 1, మేజర్ న్యూస్, (సూర్య) ఈ నెల 9న దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు హసన్పర్తి మండలకార్యదర్శి పుల్ల అశోక్ పిలుపునిచ్చారు. మంగళవారం హసన్పర్తి లోని పీ హెచ్ సీ సెంటర్లోని మెడికల్ ఆఫీసర్ సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది.

ఈ సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి పుల్లా అశోక్ పాల్గొన్న మాట్లాడుతూ.. 2019లో కరోనా కాలంలో కార్మికుల హక్కులను కాలరాస్తూ బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో నాలుగు లేబర్కోడ్లు తీసుకువచ్చిందని తెలిపారు. దీనిలో భాగంగా ఫ్యాక్టరీస్, షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టాలు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోనూ 8 గంటల పని స్థానంలో 10 గంటల పనిదినంగా మార్పు చేసిందని తెలిపారు. రక్షణ సౌకర్యాలు కల్పించకుండా మహిళలతో రాత్రి షిఫ్టులలో పనిచేయించుకునేందుకు యాజమాన్యానికి స్వేచ్ఛ ఇస్తూ, శ్రామిక మహిళల హక్కులను కాలరాస్తూ చట్టంలో సవరణలు తెచ్చిందని ఆయన పేర్కొన్నారు. లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, అన్ని ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ ఆపివేయాలని, మున్సిపల్, అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, సమగ్ర శిక్ష, నేషనల్ హెల్త్ మిషన్, 108, 104, ఆరోగ్యమిత్ర తదితర చిరుద్యోగులు, కార్మికులకు కనీస వేతనాలు, పెన్షన్, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని,రక్షణ సౌకర్యాలు, నిబంధనలు అమలు చేయకుండా రాత్రిపూట మహిళలు పనిచేయాలనే ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని డిమాండు చేసింది.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలని, కౌలురైతులకు అన్ని సంక్షేమ పథకాలు వర్తింపజేయడంతోపాటు నూతన కౌలుచట్టం చేయాలని కోరింది. ఉపాధిహామీ రోజు వేతనం రూ.600 చెల్లించాలని, పట్టణ ప్రాంతాల్లోనూ పథకం అమలు చేయాలని, కనీస పెన్షన్ రూ.9,000 చెల్లించడంతోపాటు సిపిఎస్ రద్దుచేసి, ఓపిఎస్ అమలు చేయాలని రమేష్ కోరారు. విద్యుత్ సవరణ చట్టం రద్దు చేయాలని, స్మార్ట్‌మీటర్లు బిగించరాదని, భవన నిర్మాణం, ట్రాన్స్‌పోర్ట్, హమాలీ కార్మికులతో సహా అసంఘటిత రంగ కార్మికులందరికీ సాంఘిక భద్రత కల్పించాలని. కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయడంతోపాటు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు మినిమం టైమ్‌స్కేల్ అమలుకు రమేష్ డిమాండు చేశారు. వీటిపై జూలై 9న రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు గ్రామీణ ప్రాంతంలో ఆందోళనలకు పిలుపునిచ్చాయని, ఈ నేపథ్యంలో సమ్మెను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఆశా కార్యకర్తలు సుంచురాజేశ్వరి, దామెర నవమణి, మేకల సునీత, రమ, సరిత, శోభపాల్గొన్నారు.

## ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా విజయవంతం...



మహబూబాబాద్ జులై 1 మేజర్ న్యూస్ (సూర్య) మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం జాబ్ మేళా ను బయ్యారం గ్రామ సెక్రెటరీ శ్రీధర్ , ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ స్రవంతి సారథ్యంలో నిర్వహించారు. జాబ్ మేళాలో 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల యువతీ, యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ మహబూబాబాద్ జిల్లా కోఆర్డినేటర్ స్రవంతి మాట్లాడుతూ చదువు మధ్యలో ఆపేసి, ఫెయిల్ అయి ఖాళీగా ఉంటున్న వాళ్లు ఇలాంటి మంచి అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఉచిత హాస్టల్ వసతి, ఉచిత శిక్షణ సుమారు రెండు నెలలు ఉంటుందన్నారు. శిక్షణ పూర్తి చేసిన వారికి 100% ఉద్యోగ అవకాశాలు ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ద్వారా కల్పిస్తామన్నారు. శిక్షణ అనతరం ఎన్.ఎస్.డి.సి వారి శిక్షణ సర్టిఫికెట్ ఇస్తారని వివరించారు. గ్రామ సెక్రెటరీ శ్రీధర్ మాట్లాడుతూ ఉచిత శిక్షణ 100% జాబ్ గ్యారంటీ ఇస్తున్నా ప్రథమ్ సంస్థ వారికి ధన్యవాదాలు తెలిపారు. సంస్థలో ఉచిత శిక్షణ ఇచ్చి, ఉద్యోగం ఇస్తున్నారు కావున ఆసక్తిగల బయ్యారం మండల యువతీ,యువకులు కో-ఆర్డినేటర్ స్రవంతి కి సంప్రదించాలన్నారు.జాబ్ మేళాలో అనివార్య కారణాలవల్ల పాల్గొనని వారు 9063484855 నెంబర్లో సంప్రదించి నిరుద్యోగులు శిక్షణ చేసి ఉద్యోగం పొందాలని కోరారు. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో సుమారు 200 మంది పాల్గొని విజయవంతం చేశారు.

### పాలకుర్తి సోమేశ్వర ఆలయం లో కుమార షష్ఠి ని పురస్కరించుకొని సుబ్రహ్మణ్య స్వామి కి ప్రత్యేక పూజలు



పాలకుర్తి జూలై 01 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో కుమార సృష్టిని పురస్కరించుకొని దేవాలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కి పంచామృత అభిషేకం చేశారు.అష్టోత్తర అర్చన అదేవిధంగా ఉత్సవ మూర్తికి విశేష మంత్ర పుష్పములు తీర్థప్రసాద వితరణ అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు,ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు దేవగిరి లక్ష్మన్న డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు,సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.పాలకుర్తి జూలై 01 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో కుమార సృష్టిని పురస్కరించుకొని దేవాలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కి పంచామృత అభిషేకం చేశారు.అష్టోత్తర అర్చన అదేవిధంగా ఉత్సవ మూర్తికి విశేష మంత్ర పుష్పములు తీర్థప్రసాద వితరణ అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు,ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు దేవగిరి లక్ష్మన్న డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు,సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

# ఫాసిస్ట్ బీజేపీ పాలనకు వ్యతిరేకంగా సిపిఐ ప్రజా పోరాటాలు



### -సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి

కురవి,జులై 1మేజర్ న్యూస్ (సూర్య):దేశంలో గత 11 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఫాసిస్ట్ బిజెపి పాలనకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేసి ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సిపిఐ జిల్లా మూడవ మహాసభల సందర్భంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి కరపత్రం వితరణ చేశారు.ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ క్షేత్రస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు జరిగే మహాసభలలో బాగంగా కొరివి మండల కేంద్రంలో జిల్లా మూడవ మహాసభలు జరుగుతున్నా ని ఈ మహాసభలు పార్టీ వందేళ్లు పూర్తి చేసుకున్న చారిత్రక నేపథ్యంలో కొనసాగడం, మరోపక్క కమ్యూనిస్టు భావజాలాన్ని తుడిచిపెట్టాలని, లౌకిక ,ప్రజాస్వామ్యాలను తుదముట్టించి, నియంత పాలన తేవాలనే ప్రమాదకర ధోరణి అవలంబిస్తున్న బీజేపీ కి తగిన బుద్ధిచెప్పడానికి, ప్రజలను చైతన్యవంతం చేసి ప్రజా పోరాటాలకు దిశా నిర్దేశం ఈ మహాసభలు చేస్తాయని అన్నారు

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, కన్నె వెంకన్న ,బుడమ వెంకన్న, దూది కట్ల సారయ్య, బస్వ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 6న కేసముద్రం కు రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాక...



### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న డిప్యూటీ సీఎం.. సభా స్థలం పరిశీలించిన అధికారులు, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి

కేసముద్రం,జూలై 1:రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈనెల 6వ, తేదీన కేసముద్రం రానున్నారు.కేసముద్రం మున్సిపాలిటీ తో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేయనున్న భారీ సభ ఏర్పాటుకు స్థలాన్ని అధికారులు, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మహబూబాబాద్ ఆర్డిఓ కృష్ణవేణి,కేసముద్రం మండల తహసీల్దార్ జి. వివేక్, కేసముద్రం మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, మహబూబాబాద్ డి.ఎస్.పి తిరుపతిరావు, మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య, కేసముద్రం ఎస్ఐ మురళీధర్ రాజ్, టీపీసీసీ మాజీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, ట్రాన్స్పోర్ట్ అథారిటీ జిల్లా సభ్యులు రావుల మురళి, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,మాజీ జడ్పిటిసి కదిరె సురేందర్, సింగిల్ విండో మాజీ చైర్మన్లు ముదిగిరి సాంబయ్య,బండారు వెంకన్న,కాంగ్రెస్ పార్టీ ఇనుగుర్తి మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్,మార్కెట్ డైరెక్టర్ చిదురాల వసంతరావు, వేం శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి

కురవి జులై 1,మేజర్ న్యూస్ (సూర్య):ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో సీరోల్ మండలంలోని చింత పల్లి గ్రామానికి చెందిన మాలోత్ సేవ్య అనే రైతుకు చెందిన రూ.70 వేలు విలువగల దుక్కిటెద్దు మృతి చెందిన సంఘటన ఆ గ్రామ శివారు లో మంగళవారం చోటుచేసుకుంది. బాధిత రైతు తెలిపిన కథనం ప్రకారం.. ఉదయం ఎద్దులను మేతకు విడిసిపెట్టినట్లుగా తెలిపారు. మేత మేస్తున్న ఎద్దు పొలాల్లో ఉన్న ఇనుప స్థంబానికి తగలడం తో విద్యుత్ షాక్ రావడంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందినట్లుగా రైతు కన్నీరుమున్నీరైయ్యాడు. ప్రభుత్వం, సంబంధించిన ఉన్నతాధికారులు ఆర్థికంగా ఆదుకోవాలని వేడుకున్నాడు.



సూర్య



## ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడి ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన జక్కుల రవీందర్ యాదవ్



కాజీపేట జూలై 1 మేజర్ న్యూస్ (సూర్య) వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ హాజరై మేరకు కాజీపేట పట్టణంలోని 62వ డివిజన్లో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు బలుసుకురి ప్రవీణ్ ఇంటి నిర్మాణాన భూమి పూజకు ముఖ్య అతిథులుగా 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ హాజరై కొబ్బరికాయ కొట్టి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్దిదారులు ప్రభుత్వం, అధికారులు ఇచ్చిన ప్రొసిడింగ్ లెటర్ తీసుకున్న 45 రోజుల వ్యవధిలో నిర్మాణ పనులు కచ్చితంగా చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు బల్సుకురి ప్రవీణ్ వారి కుటుంబ సభ్యులు, బొడ్డు రాము కొజ్జా కర్ణాకర్ బొమ్మెర శ్రీనివాస్ రవికుమార్ ఐలయ్య నీలక్క స్వరూప నల్లగిరి శీను, మంతుర్తి బొంద్యాలు, రవి తదితరులు పాల్గొన్నారు.

### భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి...



కేసముద్రం,జూలై 1: జూలై 6వ తేదీన ఇల్లందులో జరుగు తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం (ఐఎఫ్టియు) రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం కేసముద్రంలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ మదార్,నాయకులు కన్మంత రెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ..కేంద్రంలో మూడవసారి అధికారం లోకి వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యం లోని కేంద్ర ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడి దారులకు అనుకూలంగా సవరణలు చేస్తూ దేశ కార్మిక వర్గానికి తీవ్ర నష్టం చేస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అవలం బిస్తున్న ప్రజా,కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 6వ తేదీన నిర్వహించనున్న మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు కన్మంత రెడ్డి భాస్కర్ రెడ్డి, నేరెళ్ల బలరాం, పైండ్ల శ్రీను, షేక్ పెద్ద యాకూబ్ పాషా, నిమ్మల శ్రీను, మామిళ్ళ సతీష్, ఇండ్ల ప్రకాష్, చంపెల సతీష్, గాండ్ల ప్రకాష్, చిన్న యాకుబ్ పాషా, సైదులు,అదీర్ పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ ను అభినందించిన రాష్ట్ర కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు జక్కిడి



### - యువతకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే రేవూరి

ఆత్మకూరు జూలై 01, మేజర్ న్యూస్ (సూర్య):- జాతీయ,రాష్ట్ర ఆదేశాలు ఇచ్చినటువంటి ప్రతి కార్యక్రమాన్ని పరకాల నియోజకవర్గంలో విజయవంతం చేస్తున్నందుకు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్,ఇన్చార్జులు పడాల రాహుల్,అశ్విన్ రాథోడ్ సమక్షంలో పరకాల యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ ను శాలువాతో సత్కరించి మొత్తం కమిటీ బృందాన్ని అభినందించారు.ఇదే ఉత్సాహంతో ప్రతి ఒక్కరు కష్టపడి పని చేస్తే కాంగ్రెస్ పార్టీ గుర్తించి ఉన్నతమైన పదవులు అందిస్తుందని భరోసానిచ్చారు.అనంతరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నియోజకవర్గంలో యువతకు ఎల్లవేళలా అండగా ఉంటూ ప్రతి కార్యక్రమాలలో యువతకు అండగా ఉంటూ ఆదర్శవంతంగా నిలుస్తున్న ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ ప్రోత్సహిస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు,జిల్లా ప్రధాన కార్యదర్శులు, మండలాల అధ్యక్షులు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు మండల ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,కార్యదర్శులు, యువజన కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నగదు వ్యాపారి హత్య కు సంబంధించిన హంతకులను పట్టుకున్న కాజీపేట పోలీసులు



కాజీపేట జూలై 1 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట పట్టణం లోని రైల్వే క్వార్టర్స్ లో జూన్ 27. 2025 న జరిగిన వరంగల్ గిర్మాజీపేట ప్రాంతానికి చెందిన త్రిపురాది నవీన్ కుమార్ హత్య కేసును కాజీపేట పోలీసులు చేదించారు. దీనికి సంబంధించి విలేకరుల సమావేశం నిర్వహించిన కాజీపేట ఇన్స్పెక్టర్ వై సుధాకర్ రెడ్డి. ఈ సమావేశానికి హాజరైన కాజీపేట ఏసిపి పింగిలి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ గడ్డం ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తి దక్షిణ మధ్య రైల్వే లోకో షెడ్ లో టెక్నీషియన్ గా ఉద్యోగం చేస్తూ ఉండేవాడు. ఇతనికి సన్నిహితంగా ఉండే గుండా రజిని అనే మహిళ రైల్వే లోకో షెడ్ లో సీనియర్ టెక్నీషియన్ గా పనిచేస్తుంది. వివరాల్లోకి వెళితే గడ్డం ప్రవీణ్ కుమార్ కి 2013 వ సంవత్సరంలో రేణుక అనే మహిళతో వివరం వివాహం జరిగింది వీరికి నిహన్ అనే బాబు కూడా ఉన్నాడు గడ్డం ప్రవీణ్ రేణుకల మధ్య తరచుగా అదరపు కట్నం కోసం గొడవలు జరుగుతుండేవి ఈ క్రమంలో 2018 వ సంవత్సరంలో తన నివాసంలో హత్య జరిగిన రైల్వే కోటర్స్ ఉరి వేసుకుని చనిపోవడం జరిగింది అప్పుడు కాజీపేట పోలీస్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయగా ప్రవీణ్ రజినీల మధ్య ఉన్న వివాహ వివాహేతర సంబంధమే ప్రవీణ్ భార్య రేణుక మరణానికి కారణమని గడ్డం ప్రవీణ్, గడ్డం రజిని మీద వరకట్న వేధింపుల కేసు నమోదయ్ జైలుకు వెళ్లడం జరిగింది. ఈ క్రమంలో జైలు శిక్ష అనుభవిస్తున్న గడ్డం ప్రవీణ్ కు ఇతర నేరస్తులతో పరిచయాలు ఏర్పడి జైలు నుండి బయటకి వచ్చిన తర్వాత గుండ రజినీ, జైల్లో పరిచయమైన వ్యక్తుల తో కలిసి పెద్దపల్లి జిల్లా బసంత్ నగర్ లో ఇటిక బట్టి వ్యాపారస్తుడు నల్లూరి సిద్దయ్య ను అపహరించి వాళ్ళ ఇంట్లో వాళ్ల నుండి ఎనిమిది లక్షల రూపాయలు వసూలు చేయగా వసంత్ నగర్ పోలీసులు పట్టుకుని కిడ్నాప్ కేసు నమోదు చేయడం జరిగింది. ప్రవీణ్, రజిని జైల్లో పరిచయమైన వ్యక్తులు కలిసి ఒక ముఠాగా ఏర్పడి సులభంగా డబ్బులు సంపాదించాలని దొంగ నోట్ల చలామణి చేశారు. ఈ క్రమంలో మడ్డవాడ పోలీస్టేషన్లో, పాలకుర్తి పోలీస్ స్టేషన్లో, సుబేదారి పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేసి జైలుకు పంపించడం జరిగింది. జైలు నుండి బయటకు వచ్చిన ప్రవీణ్ రజినీలు కలిసి 583/4 నెంబర్ గల రైల్వే ఓటర్స్ లో సహజీవనం చేస్తున్నారు. వీరిద్దరూ మద్యానికి బానిసై ఉద్యోగానికి సరిగా వెళ్లకపోవడం వల్ల బ్రతకడం కష్టంగా మారి వరంగల్ లోని గిర్మాజీపేట ప్రాంతానికి చెందిన ఫైనాన్స్ వ్యాపారి త్రిపురాధి నవీన్ కుమార్ అనే వ్యక్తి దగ్గర ఆరు నెలల క్రితం చిన్నగా అప్పు తీసుకుని దానికి తీర్చడం జరిగింది. ఇదే క్రమంలో మళ్లీ 4% వడ్డీకి 30 వేల రూపాయలు తీసుకున్నారు. ప్రతి నెల వడ్డీ ఇవ్వకుండా తప్పించుకుని తిరిగారు. డబ్బు ఇచ్చిన నవీన్ కుమార్ పూచి (షూరిటీ) ఉన్న వ్యక్తుల ద్వారా ఒత్తిడి తేవడం జరిగింది. ఈ క్రమంలో గడ్డం ప్రవీణ్ కుమార్ గుండా రజిని కలిసి వ్యూహం ప్రకారం నవీన్ కుమార్ కి ఫోన్ చేసి మొత్తం డబ్బులు ఇస్తాము అని వీరు ఉంటున్న 583/4.గల క్వార్టర్స్ కు పిలిపించుకొని తలుపులేసుకుని అతనిని బంధించి ఫోన్ పే ద్వారా డబ్బులు పంపించమని లేదంటే చంపేస్తామని బెదిరించారు. నవీన్ కుమార్ డబ్బులు ఫోన్ పే ద్వారా పంపించకపోవడంతో ఆగ్రహించిన గడ్డం ప్రవీణ్ కుమార్ కూరగాయలు కోసే కత్తితో పొడిచాడు. గుండా రజిని అక్కడే ఉన్న కొబ్బరికాయలు కొట్టే బండరాయితో తలమీద బలంగా కొట్టడంతో వెంటనే నవీన్ కుమార్ అక్కడికక్కడే ప్రాణాలను విడవడం జరిగింది. చనిపోయిన త్రిపురాది నవీన్ కుమార్ ఒంటి మీద ఉన్న పులిగోరుతో ఉన్న బంగారపు లాకెట్ చైను, బంగారంతో చేసిన రుద్రాక్ష మాల, బంగారపు చేతి కడియం, 8 చేతి ఉంగరాలు తీసుకుని గడ్డం ప్రవీణ్ కుమార్ సొంత గ్రామమైన భువనగిరి జిల్లా మర్రిగూడెం గ్రామానికి గడ్డం రజిని ని పంపించాడు. కాగా, విశ్వాసనీయ సమాచారం మేరకు కాజీపేట మండలం కడిపికొండ బ్రిడ్జి దగ్గర వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులకు గడ్డం ప్రవీణ్ తారకపడ్డాడు పోలీసులను చూసి రాయల్ ఎన్ఫీల్డ్ ద్విచక్ర వాహనం మీద పారిపోతున్న గడ్డం ప్రవీణ్ ను కాజీపేట పోలీసులు వెంబడించి పట్టుకొని పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి విచారించగా, గుండా రజనీతో కలిసి త్రిపురాదు నవీన్ కుమార్ ని హత్య చేసినట్లు ఒప్పుకోవడం జరిగింది. వెంటనే ప్రవీణ్ ని తీసుకొని హత్య చేసినటువంటి కోటర్స్ కి వెళ్ళిన పోలీసులు హత్యకు ఉపయోగించిన కూరగాయలు కోసే కత్తి బండరాయి మృతుడి ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. మరియు గడ్డం ప్రవీణ్ కుమార్ ఇచ్చిన సమాచారం మేరకు మహిళా పోలీసులతో కలిసి భువనగిరి జిల్లా మర్రిగూడెం కు వెళ్లి గుండా రజిని నీ అదుపులోకి తీసుకొని ఎత్తుకెళ్లిన బంగారాన్ని స్వాధీనం చేసుకుని రాజిపేట పోలీస్ స్టేషన్కు తీసుకురావడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు వదిలేసి ఈజీ మనీ జలసాలకు అలవాటుపడ్డ వీరిపైన గతంలో 5 కేసులు నమోదయి ఉన్నాయి. ఇది ఆరవ కేసు గనుక వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు వీరిద్దరి మీద రౌడీషీట్లను నమోదు చేసి ప్రివెంటివ్ డిటెన్షన్ పీడీ యాక్ట్ కు ప్రపోజ్ చేస్తూ వీరిని కోర్టులో హాజరు పరిచయం జరిగిందని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాజీపేట ఏసిపి పింగిలి ప్రతాప్ రెడ్డి, కాజీపేట ఇన్స్పెక్టర్ వై సుధాకర్ రెడ్డి, ఎస్సై వి నవీన్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ ఎస్ సర్వేశ్వర్, పిసీలు కే శ్రీనివాస్, సిహెచ్ శ్రీధర్, బి భాస్కర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకలు

**ఆగ్రహం వ్యక్తం చేసినముత్తారం గ్రామ ప్రజలు**

**పాలకుర్తి తహసిల్దార్, ఎంపీడీవో లకు**

**వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు**

**ముత్తారం గ్రామ నిరుపేదలకు**

**భారత రాష్ట్ర సమితి మద్దతు**



పాలకుర్తి జూలై 01 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం ముత్తారం గ్రామంలో ప్రజా ప్రభుత్వం పేరుతో కాంగ్రెస్ పార్టీ రాక్షస పాలన నడిపిస్తుందని గ్రామస్తులు ఆరోపించారు.ముత్తారం గ్రామంలో 23 మంది ఇందిరమ్మ ఇండ్లను ఎంపిక చెయ్యగా వాటిలో మొత్తం కాంగ్రెస్ కార్యకర్తలే పంచుకున్నారని వారన్నారు.గ్రామంలోని నిరుపేదలకు చెందాల్సిన ప్రభుత్వ పథకాలు కాంగ్రెస్ కార్యకర్తలకే చెందుతున్నాయి అసలు సిసలైన నిరుపేదలు నిరుపేదలుగానే ఉంటున్నారని వారు అన్నారు.గ్రామస్తులు పాలకుర్తి తహసిల్దార్, ఎంపీడీవో తక్షణం ఇందిరమ్మ ఇండ్లను రద్దుచేసి అసలైన నిరుపేద కుటుంబాలకు చెందిన వారిని ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాల్సిందిగా వారు కోరారు.ముత్తారం గ్రామస్థులు పొడిసెట్టి రజిత పూజారి మమత,కుదురుపాక యశోద, కుదురుపాక మంగమ్మ,దామెర ఉపేంద్ర, పోర్ల యాదమ్మ,చిలువేరు కొంరమ్మ,పందనేని స్వప్న ఉన్నారు. ఈ గ్రామస్తులకు భారత రాష్ట్ర సమితి పార్టీ పూర్తి మద్దతు తెలిపింది.ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు పసునూరి నవీన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే మోసం అని పాలకుర్తి ప్రజలకు మోసపూరితమైన అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని వారు అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పేరు మీద కాంగ్రెస్ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చుకుంటున్నారు.గతంలో ప్రభుత్వం ద్వారా లబ్ది చెందిన వారికే మళ్లీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నారు.వారి కార్యకర్తలకు ఐదు ఎకరాలు పైగా భూమి ఉన్న వాళ్లకి, మరియు ప్రస్తుతం ఇల్లు ఉన్న వారికి, ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వారికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించుకున్నారు.తక్షణమే ఆ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల జాబితాను రద్దుచేసి అసలైన నిరుపేదలైన వారిని ఎంపిక చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య,సొసైటీ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు,పార్టీ మండల ఉపాధ్యక్షుడు పాము శ్రీనివాస్,పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు కడుదుల కర్ణాకర్ రెడ్డి, బానోతు మహేందర్ నాయక్,చింతకింది ఉపేందర్ కర్రె రవీందర్, ఎన్నమనేని మురళీధర్ రావు భారత ప్రభాకర్, కత్తి సైదులు, కోల నారాయణ, గాదెపాక శ్రీనివాస్, దిండిగాల వెంకన్న, శ్రవణ్, సాయి,ముత్తారం గ్రామానికి చెందిన నిరుపేదల కుటుంబలు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలలో శ్రీవాణి బలవన్మరణం కలిచివేసింది..

**పేదపిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం..**

**-మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..**



ఆత్మకూరు జులై 01 ,మేజర్ న్యూస్ (సూర్య):హనుమకొండ జిల్లా పరకాల మండలంలోని మల్లక్కపేట గ్రామంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల వసతి గృహంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని ఏకు శ్రీవాణి హాస్టల్ గదిలో ఉరివేసుకొని బలవన్మరణం కు పాల్పడిన ఘటన ఎంతో కలిచివేసినదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.శ్రీవాణి ఆత్మహత్య ప్రభుత్వ హత్యేనని మాజీ ఎమ్మెల్యే ఆరోపించారు.ఈ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన సంవత్సరంనర కాలంలో గురుకుల పాఠశాలలలో ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగాయన్నారు.సంఘటన తెలిసిన వెంటనే తాను అందుబాటులో లేకున్న సంబంధిత అధికారులకు ఫోన్ చేస్తే స్పందించలేదన్నారు.ఈ ఘటనకు పూర్తి భాద్యులు అధికారులదేనని అన్నారు.తెలిసి తెలియని వయసులో పిల్లలు తప్పుచేస్తే కౌన్సిలింగ్ చేసి సరిదిద్దాల్సిన బాధ్యత గురుకుల యాజమాన్యానిదని అన్నారు.కానీ ఈ గురుకుల పాఠశాలలో విద్యార్థినులను యాజమాన్యమే బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిసిందన్నారు.ఆ భయంతో చిన్నారులు ఇలాంటి ఘటనల కు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పేదపిల్లల ప్రాణాలతో ఈ ప్రభుత్వం చెలగాటం ఆడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ఘటనతో మిగతా పిల్లల తల్లితండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.శ్రీవాణి కుటుంబానికి అండగా ఉంటామని,ఈ ఘటనపై పూర్తి విచారణ జరిపి కారణమైన వారిని శిక్షించే వరకు ప్రభుత్వంపై న్యాయ పోరాటం చేస్తామన్నారు.

## అఖిలభారత విశ్రాంత రైల్వే ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే



కాజీపేట జూలై 01 మేజర్ న్యూస్ (సూర్య) ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్, దక్షిణ మధ్య రైల్వే జోనల్ సహాయక కార్యదర్శి సిహెచ్ కొమ్మాలు ఆధ్వర్యంలో డాక్టర్స్ డే ని పురస్కరించుకొని కాజీపేట జంక్షన్ రైల్వే స్టేషన్ సమీపాన ఉన్న రైల్వే పాలిక్లినిక్ వైద్యులుగా పనిచేస్తున్న డాక్టర్ ఐ నిరంజన్ రావు, డాక్టర్ హరిబాబు, డాక్టర్ నరేందర్ హీర్వాణి, డాక్టర్ యాకోబ్, డాక్టర్ ధీరజ్, డాక్టర్ వినయ్ బాబు మరియు మాట్రేన్ శ్రీమాలి, రజియా బేగం లను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సిహెచ్ కొమ్మలు మాట్లాడుతూ రైల్వే ఉద్యోగులు ఉద్యోగ నిర్వహణలో, ఉద్యోగస్తుల కుటుంబ సభ్యులు వివిధ రకాల ఆనారోగ్య సమస్యలు గాని, రిటైర్డ్ ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులు వివిధ అనారోగ్య సమస్యలకు వైద్య సేవలు చేస్తున్న డాక్టర్లను, వారికి సహాయపడే సిబ్బందిని డాక్టర్స్ డే ని పురస్కరించుకుని సన్మానించుకోవడం చాలా ఆనందంగా ఉందని. రానున్న రోజుల్లో మీరందరూ ఉన్నత పదవులు అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జి మేగరాజు, పి రాజేశ్వరరావు, ఎండి అఫ్జల్, జై యాదగిరి, బి సమ్మయ్య, చంద్రమౌళి, సుభాష్, బొగ్గుల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభినందన సభకు హాజరైన జనగామ విశ్వకర్మలు



జనగామ జిల్లా ప్రతినిధి. జులై 01(సూర్య):- జనగామ విశ్వకర్మలు పెద్ద ఎత్తుగా బయలుదేరి. దిగోజు నరసింహా చారి ఆధ్వర్యంలో మన విశ్వకర్మ జాతి కోసం అహర్నిశలు కష్టపడి సబ్సిడీ కరెంటు వినియోగించుకునేలా సాధించిన.. జనగామ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ. సాధించిన 4తు కేటగిరి 5తు హెచ్పి 25 హెచ్పి జనగామ జిల్లా సాధించిన.విశ్వకర్మ అధ్యక్షుడు దిగవచ్చు నరసింహా చారి. గౌరవ శ్రీ రాచమల్ల పున్నమా చారి కి విశ్వకర్మ జాతి పక్షాన హృదయపూర్వక శుభాకాంక్షలు కీర్తి గార్డెన్స్ భద్రకాళి దేవస్థానం ఎదురుగా వరంగల్ నందు ఏర్పాటుచేసిన అభినందన సభకు మన విశ్వకర్మ జాతీయులు అందరూ పాల్గొని జయప్రదం చేశారు కోరుకుంటూ జై విశ్వకర్మ జై జై విశ్వకర్మ ముఖ్యంగా మన కార్పెంటర్ పాల్గొని వారికి చేకూరే లబ్ధి గురించి క్షుణ్ణంగాలో తెలుసు కొని. ఉపాధ్యక్షుడు.బతోజు సిద్ధిరాములు ప్రచార కార్యదర్శి చెల్లోజు నవీన్ కుమార్. ముమ్మాడి గణేష్ చారి. సంతోష్ చారి బండ్ల మల్లేష్ చారి.సిద్దోజూ రమేష్ చారి. పాల్గొనడం జరిగింది.

## జర్నలిస్ట్ సాంబయ్య గౌడ్ ను పరామర్శించిన టిడబ్ల్యూజేఎఫ్ నేతలు



కాజీపేట, జూలై 01 : కాజీపేట మనం దినపత్రిక విలేఖరి గౌని సాంబయ్య గౌడ్ ను టీడబ్ల్యూజెఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు టి.వి రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దామెర రాజేందర్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కార్యదర్శి దామర వెంకటేష్, ఆంధ్రప్రభ కాజీపేట విలేకరి శ్యామ్ మంగళవారం ఆయన గృహంలో పరామర్శించారు. ఇటీవల మహబూబాబాద్ పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆయన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న సాంబయ్య గౌడ్ త్వరగా కోలుకోవాలని టిడబ్ల్యూజేఎఫ్ ఆశా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల కాలంలో వరుసగా మరణిస్తున్న జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత చికిత్స అందించేలా హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.